స్థాపితము 1926 రిజిస్టరు నెం. ఎ 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 330 - :: హైదరాబాద్ మంగళవారం 19 - 12 - 1961 :: - 4 పేజీలు 7 నయాపైసలు

111596

త్వరలో పశ్చిమ ఇరియన్ విముక్తి

జకార్తా, డిసెంబర్ 18

డచ్ వారినుండి త్వరలో పశ్చిమ న్యూగినియా విముక్తంచేయబడుతుందని ఇండోనీషియా సైన్యం ఈవిముక్తి ఉద్యమానికై సర్వసన్నద్ధంగా ఉండాలని రక్షణమంత్రి సైనికాధ్యక్షుడగు జనరల్ అబ్దుల్ హారిస్ నాసుషన్ ప్రకటించాడు.

తూర్పు జావాలోని సురాబాయాలో మాట్లాడుతూ పశ్చిమ న్యూగనియా విముక్తికి ప్రసిడెంట్ సుకర్నో త్వరలో ఉత్తర్వుజారీ చేయగలరని వెల్లడించారు. డచ్ వారినుండి పశ్చిమ ఇరియన్ విముక్తికి ఇంక ఎక్కువకాలం పట్టబోదన్నాడు.

ఇండియా చర్యకు సోవియట్ మద్దతు

మాస్కో, డిసెంబర్ 18

సోవియట్ విదేశాంగమంత్రాంగం గోవా తదితర పోర్చుగీసు లంకల విముక్తికై భారతప్రభుత్వం తీసుకుంటున్న చర్యను సమర్థించింది. ఈపోర్చుగీస్ లంకలగూర్చి ప్రశ్నించగా సోవియట్ విదేశాంగ మంత్రాంగ ప్రతినిధి ఒకరు వలసపాలన నిర్మూలనకు ఆయాదేశాల జాతీయ శక్తుల బలపరచడం సోవియట్ ప్రభుత్వం తొలినుండి అనుసరిస్తున్న విధానమేనని వివరించాడు. ఈతను సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్ ఈలంకలగూర్చి చేసిన ప్రకటనను ప్రస్తావించాడు.

భారత సైన్యంచే గోవా, డామన్, డయ్యాల ఆక్రమణ

భారత చర్యకు బెల్గాంలో సంతృప్తి

నెహ్రూ, కృష్ణమీనన్‌లకు అభినందనలు

బెల్గాం, డిసెం 18

పోర్చుగీసుల హింసా కాండ నుండి ప్రజలను కాపాడేందుకై భారతసేనలు గోవాలో ప్రవేశించినా యను వార్తలు చేరగానే యిచట సంతోషం వెల్లివిరిసింది.

పోర్చుగీసుల దౌర్జన్యాల నుండి గోవా ప్రజలను రక్షించుటకు భారత దేశం చర్యతీసుకోవాలని ఆశతో నున్నట్టి బెల్గాం ప్రజ నేడు ఉదయం భారతసేన పురోగమించిన వార్తలను విన్నారు.

ఇచటి నుండి వెలువడు పత్రిక లేవీలేవు గనుక హుబ్లీనుండి వెలువడు కన్నడ దినపత్రికకయి ప్రజలు ఎంతో ఆశతో వేచిచూచారు. అది మొదటి పుటపై యెర్రని అక్షరాలలో భారత సేన గోవాలోకి ప్రవేశించినట్లు ప్రకటించింది. ఆతర్వాత ఆకాశవాణి ప్రసారం చేసింది. గోవాను మాతృభూమిలో విలీనం చేయుటకు భారత రక్షణదళం గోవాలో ప్రవేశించిన సందర్భంగా తమ ఉత్సాహాన్ని ప్రకటించుటకు ప్రజలు టపాసాయలు ప్రేల్చారు.

గోవా రాజకీయ సమ్మేళనం హర్షం

భారత సేనలను గోవాలోకి పంపుటకు ప్రధాని శ్రీ నెహ్రూ చేసిన నిర్ణయాన్ని బలపరుస్తూ కొన్నిమరాఠీ, వారపత్రికలు ప్రత్యేక అనుబంధాలను తీస్తున్నాయి. శ్రీమతి అరుణా అసఫలీ నేడిచటికిరాగా రైల్వేస్టేషన్‌లో ఘనమయిన స్వాగతమీయబడింది పోర్చుగీసు వలసల విమోచనా జాతీయ సంఘ అధ్యక్షురాలు శ్రీమతి అసఫలీకి సేన గోవాలోకి ప్రవేశించిన విషయం అంతవరకు తెలియదు. ఢిల్లీ నుండి యిచటికి రాగానే ఆమెకీవిషయం తెలువబడింది.

"భారత భూభాగంపై పోర్చుగీసు నియంతృత్వానికి బుద్ధిచెప్పిన నేడు భారతీయులకే గాక వలసతత్వ వ్యతిరేకులకు మహాపర్వదినం. భారతీయులందరు వెనకయున్నందున మనకు తప్పక విజయం లభిస్తుంది" అని శ్రీమతి అసఫలీ తెలిపింది- గోవాలోని మనసోదరులకు యిక స్వాతంత్ర్యం లభించినట్లే- ఇపుడు మనము స్వతంత్ర గోవా సాధనకేగాక ప్రజాస్వామ్య, సామ్యవాద గోవాకై సమైక్యంగా కృషిచేయాలని ఆమె అన్నది. గోవా విమోచనోద్యమంలో పాల్గొన్నవారందరూ యిక గోవా అభ్యున్నతికి కృషిచేయాలని ఆమె కోరింది.

గత సంవత్సరం ప్రకటించినట్లు ఒక సంవత్సరంలో గోవా విమోచనం జరిగే అవకాశాలుకుండిందని, భారత ప్రభుత్వం అమెరికా, ఇంగ్లాండు ప్రభుత్వాల పత్రికలవల్ల చర్యతీసుకోదేమోనను అనుమానముండిందని, ఇపుడు అట్టి అనుమానం తీరిందని శ్రీమతి అరుణా అసఫలీఅన్నది. ఈ సందర్భమున ఆమె ప్రధానిని, రక్షణ మంత్రిని అభినందించింది

గోవా విమోచనంతర్వాత గోవా రాజకీయ కన్వెన్షన్ రద్దుపరచబడుతుందని ఆమె తెలిపింది.

గోవా రాజకీయ కన్వెన్షన్ ఒక ప్రకటనచేస్తూ ప్రధానిని, రక్షణ మంత్రిని అభినందించింది. అన్ని రాజకీయ పార్టీలు యికపై గోవా అభివృద్ధికి కృషిచేయాలని ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేయబడింది.

ప్రధాని శ్రీ నెహ్రూ సమయానుకూలముగా తగుచర్య తీసుకొన్నందుకు శ్రీ సవంత్ హోల్టిలీ ఆయన నభినందిస్తూ "గోవాలో జాతీయ పతాకాన్ని మన ప్రియతమ ప్రధానియే ఎగురవేయాలి"ని ఆకాంక్షించారు.

బొంబాయిలో ఆనంద ఉత్సాహాలు

భారతసేనలు గోవా తదితర పోర్చుగీసు వలసలపైకి నడిచిన వార్తలు బొంబాయి నగరంలో వ్యాపించుటతో ప్రజలు మిక్కిలి సంతోషం వెలిబుచ్చారని, ఆకాశవాణి నుండి వార్తలను వినుటకు వారు రేడియోలున్నచోట్ల గుంపులుగుంపులుగా చేరారని బాణాసంచాలను కాల్చి కొందరు వేడుకలు జరిపారని యిచటికి వార్త లందినవి.

భారతీయ జనసంఘం(బొంబాయి) భారతప్రభుత్వ చర్యను ప్రశంసిస్తూ పాకిస్తాన్, చైనాపట్లకూడ చర్యతీసుకోవాలని కోరుతూ ఒక ప్రకటన చేసింది. రక్షణమంత్రి శ్రీకృష్ణమీనన్‌కు, ప్రధాని శ్రీ నెహ్రూకు అభినందన సందేశాలుకూడ అందజేయబడ్డాయని తెలిసింది-

గోవా జాతీయ నాయకురాలు శ్రీమతి బెర్థాబాగంజా తన 80 సంవత్సరాల జాతీయ పోరాటాన్ని సంస్మరించి నేటికి తమ పోరాటము ఫలింపనున్నందుకు శ్రీ నెహ్రూను, శ్రీ మీనన్‌ను ప్రశంసించింది-

భద్రతామండలికి పోర్చుగల్ ఫిర్యాదు

లిస్బన్ డిసెంబర్ 18

పోర్చుగీస్ గోవాలో భారత దేశంచే వెంటనే యుద్ధాన్ని విరమింపచేయాలని భారత సైన్యాల ఉపసంహరింప చేయాలని భద్రతామండలినిపోర్చుగల్ అభ్యర్థించింది.

భద్రతా మండలి ఈ అంశాన్ని పరిశీలించుటకు సమావేశ మవాలని కోరింది.

పోర్చుగల్ పట్ల సిలోన్ చర్య

కొలంబో, డిసెం 18

గోవాలోని పోర్చుగీస్ సైన్యానికి సహాయంగా ఎట్టిసరఫరాలను సైన్యాన్ని పోర్చుగల్ ప్రభుత్వం చేరవేయడానికి తమ నౌకా విమానాశ్రయాల వినియోగించుకొనే విలు లేదని సిలోన్ ప్రభుత్వం ఉత్తర్వు చేసింది గోవాలో భారత ప్రభుత్వం తీసుకుంటున్న చర్యను సమర్థిస్తూ సిలోన్ ప్రభుత్వం ఇట్టి ఉత్తర్వును చేసింది. సిలోన్ పత్రికలన్నీ గోవాలోకి భారత సైన్యాల ప్రవేశాన్ని పతాక శీర్షికలతో ప్రకటించాయి. సిలోన్ ప్రజలు గోవా పరిణామాల పట్ల ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు.

మార్గాంతరం లేకనే ఈ సైనిక చర్య

ఇది తనకు సంతోషకరమైన విషయంకూడా కాదని ప్రధాని శ్రీ నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 18

ఇక వేరే గత్యంతరము లేక గోవాపై సైనిక చర్యకు భారత ప్రభుత్వము పూనుకున్నదని నేడు విలేఖరుల గోష్ఠిలో ప్రధాని శ్రీ నెహ్రూ అన్నారు.

గోవాపై సైనిక చర్యకు దిగడం తనకూ సంతోషమైన విషయం కాదనీ కాని పోర్చుగీసు ప్రభుత్వం మార్గాంతరాన్ని ఏమీ వదలలేదనీ కాబట్టి గోవాపై సైనికచర్య త్వరలోనే ముగిసి గోవా ప్రజలు శాంతి యుత స్వేచ్ఛా జీవనానికి పూనుకొనే తరుణము త్వరలోనే రాగలదనీ ఆయన ఆశించారు.

"ఎన్నాళ్ళనుండో మనము చెబుతూనే ఉన్నాం. గోవా ప్రత్యేకత, గోవన్ల ఆచార వ్యవహారాలు విశ్వాసాలూ పరిరక్షింపబడగలవు గోవాలో పోర్చుగీసు ప్రభుత్వానికి వ్యతిరేకముగా మనము చర్య తీసుకున్నప్పటికీ వారికి చెడు జరగాలని ఏమీ మనము కోరుకోడములేదు. బహుశా అంగోలాలోకూడా పాత వలసతత్వం ఇక సాగిపోదని పోర్చుగల్ గ్రహిస్తుందనుకుంటాను" అని శ్రీ నెహ్రూ వివరించారు.

గోవాపై సైనిక చర్యకు బ్రిటిష్ ప్రభుత్వ విచార ప్రకటనను, విదేశీ స్థావరాలలోని భారతీయులు నిర్బంధింపబడుతారన్న లిస్బన్ ప్రకటనను గురించి ప్రశ్నించగా శ్రీ నెహ్రూ తాను వాటిని చూడలేదన్నారు.

నెహ్రూతో బ్రిటిష్ హైకమీషనర్ సమావేశం

న్యూఢిల్లీ, డిసెం 18

బ్రిటిష్ హైకమీషనర్ సర్ పాల్ గోరెబూత్ నేడు ప్రధానినెహ్రూను కలసి ఇరువది నిముషాలు సంప్రదించాడు. భారత ప్రభుత్వం గోవాపై తీసుకున్న చర్యకు బ్రిటన్ తన విచారాన్ని తెలిపిందని ఈ సమస్య సంప్రదింపుల ద్వారా గాని లేక సమితి ద్వారాగాని పరిష్కరించు కోవచ్చన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసిందని బ్రిటిష్ హైకమీషన్ ప్రతినిధి ఒకరు తెలిపారు.

అస్సాంకు అదనముగా రు. 40 కోట్లు

కేంద్రానికి అభ్యర్థన

షిల్లాంగ్, డిసెంబర్ 18

అస్సాం రాష్ట్రి మూడవ ప్రణాళికకై అదనముగా రు 40కోట్ల అలాట్ చేయవలసినదిగా కేంద్రాన్ని అస్సాం ప్రభుత్వం కోరింది. కేంద్ర ఆర్థిక మంత్రి మురార్జీ దేశాయికి ఈ సందర్భంగా ఒక మెమొరాండం ఇవ్వబడింది.

గోవా రాజధాని పాంజిమ్ పతనం నేడే సంభవం

భారతదళాలకు సర్వేసర్వత్రా గోవన్ ప్రజల సహకారం

అతిస్వల్ప ప్రతిఘటనతో అనుకున్నదానికన్నా ముందుగానే గోవావిముక్తిపూర్తి

బెల్గాం, డిసెంబర్ 18

గోవా రాజధాని పాంజిమ్‌కి వార్లలోకి భారతసైన్యాలు ప్రవేశించాయి, పాంజిమ్‌కు ఒక మైలుదూరంలో ఉన్న బెటిమ్‌నుండి భారత సైన్యం మూడువైపులా ముట్టడించింది. మన సైన్యం రేపు ఉదయము పాంజిమ్‌లో ప్రవేశించగలదు.

గోవా ఆక్రమణలో భారతరక్షణదళాలకు స్థానిక ప్రజలు అంతా అత్యుత్సాహంతో స్వాగతంచెప్పుతూ తోడ్పడ్డారు. ప్రతిచోట ఆహ్వానించారు. ఈపోర్చుగీస్ లంకల విముక్తికి భారత పదాతి నౌకా విమానదళాలు తమ పాత్రను పూర్తిచేశాయి.

గోవా రాజధాని పాంజిమ్‌ను మూడుదిశలనుండి భారత సైన్యము చుట్టుముట్టింది. ఉత్తరం, దక్షిణం, తూర్పుదిశలుగా మన దళాలు పాంజిమ్‌ను చేరుకున్నాయి. ఇన్నాళ్ళనుండి గోవన్‌ల పీడించిన పోర్చుగీస్ వారు అతికొద్ది బలాన్ని మాత్రమే ఉపయోగించి రంగము నుండి తప్పుకుంటున్నారు. భారత సైన్యాలుముందుకు వస్తున్నకొద్దీ ప్రతిఘటన లేకుండాపోయింది, పాంజిమ్ పట్టణములో మన సైన్యాలు రేపు ఉదయం ప్రవేశించగలవని తలచబడుతున్నది.

భారతీయ సైనికుల పురోగమనాన్ని అడ్డుటానికై పోర్చుగల్ సైన్యం రోడ్లను బ్రిడ్జీలను ధ్వంసంచేసి అవరోధాల కల్పిస్తున్నదని తెలుస్తున్నది.

తొలివార్తలు

గోవా రాజధాని పాంజిమ్‌కు పది మైళ్ళదూరంలోగల మాపుశాకు భారతపటాలాలు చేరాయని అధికారికంగా ధ్రువపరచబడింది. తూర్పునుండి గోవాపైకి వెళ్ళుతున్న సైన్యాలు పోండాకు చేరాయి. డామన్ లంకలోని ప్రధాన పట్టణాన్ని గూడా మన సైన్యాలు వశపరుచుకున్నాయి.

భారత సైన్యాలు పోర్చుగీసు లంకలలోకి ప్రవేశించగానే వానివెనువెంట భారత భూభాగంనుండి అసాంఘిక శక్తులు ప్రవేశించకుండా నిరోధించుటకు సరిహద్దులు మూసివేయబడినవి. దోపిడీ, గృహ దహనాలు అసాంఘిక చర్యల జరిపేవారిని వెంటనే కాల్చివేయవలసిందిగా సైన్యాలకు ఆదేశం ఇవ్వబడినది. భారత సైన్యాల వెంట ప్రత్యేక రిజర్వు పోలీస్ గూడా పంపబడి పౌరుల రక్షణకు శాంతి భద్రతల ఏర్పాటుకు వెనువెంటనేతగుఏర్పాట్లు చేయబడుతున్నవి.

అంజదేవ్ ఆక్రమణ

నేటి మధ్యాహ్నం భారత సైన్యాలు అంజదేవ్ దీవిని పూర్తిగా వశపరుచుకున్నవి. ఇక్కడ జరిగిన ఘర్షణలో ముగ్గురు భారతీయ సైనికులు వీరమరణం పొందారు. మార్మాగోవా రేవులోగల పోర్చుగీసు ఫ్రిగేట్ "అల్‌బుఖర్క్" నేడగొట్టబడింది. భారత సైన్యాలకు ఎక్కువప్రతిఘటన ఏమీ తగులడంలేదు.

మార్మాగోవా రేవు దిమ్మెలవద్ద పోర్చుగీసు సైనికులు మందుగుండు వాటారు. ప్రభుత్వ భవనాల ధ్వంసం చేయడానికి వలసినంత పేలుడు పదార్థాన్ని నిలువచేసిపెట్టారు. మార్మాగోవాలోని దుకాణాలన్నీ ఇరువదివాలుగు గంటల లోగా మూసివేయాలని హెచ్చరిక ఇవ్వబడింది. గోవాలోనిప్రధానబ్యాంకు కాస్సా కాసినోమీకా బాంకోవద్ద నేడు ఎక్కువ సంచలనం కాన్పించింది.

లిస్బన్‌తో రవాణా సంబంధాల విచ్ఛిత్తి

మార్మాగోవావద్దగల ఒక పోర్చుగల్ ఫ్రిగేట్ యుద్ధనౌక నేడగొట్టబడడంతో లిస్బన్‌తో గోవాకుగల రవాణా సంబంధాలు తెగిపోయాయి. ఇప్పటివరకు భారత సైన్యాలచేతుల్లో పడిన ప్రధాన పట్టణాలు సాంక్రిలిమ్ బిలోలిమ్, అస్సొనోరా, మాపుశా, మోలిమ్, కోల్లెం.

బనస్ తారిం కైవసం

ఈ సాయంత్రం 5-30గంటలవరకు భారతసైన్యానికి గోవా మధ్యభాగంలోని బెల్లా గోవాకు ఆగ్నేయదిశలోగల బనస్ తారిం వశమైంది. ఇప్పటివరకు ముప్పదిమంది పోర్చుగీస్ సైనికులు పట్టుకోబడినారు. పెద్దమోతాదులో ఆయుధాలు మందుగుండు సామగ్రిగూడా లభ్యమైంది, భారత సైన్యాలు కొద్దిపాటి ప్రతిఘటనను ఎదుర్కొనవలసివస్తున్నది. గోవాలో ఈసైన్యాలు ప్రవేశించిన ప్రతిస్థలంలో ప్రజలు హృదయపూర్వకంగా స్వాగతమిస్తున్నారు.

పాంజిమ్ పతనం ఇప్పుడో ఇరవై సేపటిలో అన్నట్టున్నది- గోవా రాజధాని అయిన పాంజిమ్‌కు పదిహేను మైళ్ళ దూరంలో భారతసైన్యాలున్నాయి- భారతసైన్యాలు బెటిమ్, బనస్ తారిం, పోండా, మార్‌గోవాల ఆక్రమించుకున్నాయి-

అన్నిరంగాలలోనుభారతసైన్యాలు ఊహించిన దానికన్నా త్వరితంగా పురోగమింపగలుగుతున్నాయి-గ్రామస్థులుభారత సైనికులకుపూలమాలతో స్వాగతం చెప్పుతున్నారు- పోర్చుగీస్ సైనికులు ఎక్కడెక్కడ మందుగనుల నాటింది తెలుపుతున్నారు-

భూదగ్ధ విధానం

తాము ఎట్లాగూ ఓడిపోతామన్న ఆదైర్యంతో పోర్చుగీస్ సైనికులు భూదగ్ధవిధానాన్ని అనుసరిస్తున్నారు- బిచోలిమ్‌లో ఈ విధంగానే ప్రవర్తించారు- పోస్టుమన్‌లు తదితరులు ప్రతిచోట భారత సైనికులకు మార్గదర్శకముగా తోడ్పడుతున్నారు- ఇప్పటివరకు 50 మంది గోవన్ మరియు పోర్చుగీస్ సైనికులు పట్టుబడ్డారని తెలుస్తున్నది-

ఉత్తర గోవాలోను పోర్చుగల్ వారు భూదగ్ధవిధానాన్ని అనుసరించి ఒకవైర్ లెస్సు ట్రాన్స్‌మిషన్ స్టేషన్‌ను ధ్వంసముచేశారు అన్ని రంగాలలోను భారత సైనికులు పురోగమిస్తున్నారు,

(మరికొన్ని వార్తలు చివరిపేజీలో)

మాణిక్య నగర్‌లో పంచపర్వ దినోత్సవాలు

హైదరాబాదు, డిసెం 18

మాణిక్యనగర్ లోని శ్రీ సిద్ధిరాజ మాణిక్య ప్రభుని సంస్థానంలో నేడు వైకుంఠయేకాదశినుండి 22 వ తేదీ వరకు పంచపర్వ ఉత్సవాలుజరుగుతాయి. అఖరురోజు రాత్రి దర్బారు నిర్వహించ బడుతుంది. ఈ సందర్భములో పూజలు, మొదలైనవి జరుగుతాయి.

గోవా అడ్మినిస్ట్రేటర్‌గా శ్రీ నొరోనా నియామకం

పోలీసు ఇన్స్‌పెక్టర్ జనరల్‌గా మధ్యప్రదేశ్ అధికారి శ్రీ నాగు ఏర్పాటు

న్యూఢిల్లీ, డిసెంబర్ 18

మధ్యప్రదేశ్ ప్రభుత్వ అడిషనల్ చీఫ్ సెక్రటరీగాఉన్న శ్రీ ఆర్. సి.వి.సి. నొరోనా (ఐ.సి.ఎస్) ను గోవా చీఫు సివిల్ అడ్మినిస్ట్రేటర్‌గా భారత ప్రభుత్వము నేడు నియమించింది.

మధ్యప్రదేశ్ పోలీసు ఇన్స్‌పెక్టర్ జనరల్ శ్రీ ఆర్. ఎన్. నాగు గోవాలో ఐ. జి. పి. గా నియమింపబడ్డారు కూడా.

గోవాలో పరిపాలనా బాధ్యతల్ని స్వీకరించడానికి యితర అధికారుల్ని కూడా భారత ప్రభుత్వం నియమించింది. వారంతా బెల్గాంకు, ఇతర సరిహద్దు ప్రాంతాలకు చేరుకుంటున్నారు.

గోవాలో ప్రవేశించిన భారతసేనల వెనువెంటనే వెళ్లి ప్రత్యేక పోలీసు దళాలు పరిస్థితుల్ని చక్కబరిచి శాంతి భద్రతలబాధ్యతల్ని స్వీకరిస్తున్నాయి.

భారత తాత్కాలిక హైకమిషనర్‌తో సంప్రదింపులు

లండన్, డిసెం 18

కామన్వెల్తులో సభ్య దేశమగు భారతదేశంపట్ల బ్రిటన్ శత్రుత్వ చర్యకు దిగలేదని బ్రిటిష్ విదేశాంగ శాఖ కార్యదర్శి లార్డుహోం పోర్చుగల్‌కు స్పష్టంచేసినటుల నేడు తెలిపాడు.

లండన్‌లోని తాత్కాలిక భారత హైకమిషనర్ టి. ఎన్- కౌల్‌తో కామన్వెల్తు వ్యవహారాల స్టేట్ సెక్రెటరీ డన్‌కన్‌సన్ డేస్ అరగంటసేపు సంప్రదించారు-

అగ్నిప్రమాదంలో దుర్మరణం

హైదరాబాదు, డిసెం 18

విశాఖపట్టణం జిల్లాలోని మోలాపేటలో గతశనివారం అగ్నిప్రమాదం సంభవించి ఒక ముదుసలి స్త్రీ సజీవంగా దహనమైంది 61 గుడిసెలు దగ్ధమైనాయి

గోవాకు మిలిటరీ గవర్నర్

న్యూఢిల్లీ, డిసెంబర్ 18

ప్రస్తుతం గోవాపైకి పురోగమిస్తున్న భారత ఏడవ సైనిక డివిజన్ కమాండర్ మేజర్ జనరల్ కె. పి. కాండెత్ గోవా సైనిక గవర్నర్‌గా నియమింపబడినారని భారత రక్షణ మంత్రాంగ వర్గాలద్వారా తెలుస్తున్నది.

మాకావ్‌లో భారతీయుల నిర్బంధం

హాంకాంగ్, డిసెం 18

పోర్చుగీస్ కాలనీమాకావ్‌లో భారత జాతీయులంతా అరెస్టు చేయబడినారనివిర్చి ఇంటర్నుమెంట్ క్యాంపుకు పంపించారని సైనామెయిల్ పత్రికా తెలుపుతున్నది.

మాకావ్‌లో దాదాపు 50 మంది భారతీయులున్నారు.

70 మంది కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా

మాసాంతంలో స్థిరపరచబడుతుందని సంజీవయ్య వెల్లడి

హైదరాబాదు, డిసెం 18

ఇంతవరకు నిర్ణయము తీసుకోబడనట్టి 70 శాసనసభా స్థానాలకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా యింకా నికరపరచబడలేదు. మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాల జాబితాలను అధిష్ఠానవర్గం చేపట్టినందున ఆంధ్రవిషయం మాసాంతములో కాని పరిశీలనకు రాదని ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య నేడు ఢిల్లీనుండి తిరిగి రాగానే వెల్లడించారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పళ్ళంరాజు, ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు గారలు కూడా ఢిల్లీ నుండి తిరిగి వచ్చారు. వీరంతా తిరిగి ఢిల్లీ వెళ్తారట. అప్పుడే ఆంధ్ర జాబితా విషయమై తుది నిర్ణయము జరుగుతుంది

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు విలేఖరులతో మాట్లాడుతూ ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ ఆంధ్రలో ఎన్నికలను పురస్కరించుకొని ఒకరోజు పర్యటిస్తారని తెలిపారు. శ్రీయుతులు లాల్ బహద్దుర్ శాస్త్రి మొరార్జీదేశాయి, జగజీవన్ రామ్, ఎస్. కె. పాటిల్, యు ఎన్. ధేబర్, శ్రీ సంజీవరెడ్డి గారలు కూడా ఆంధ్రప్రదేశ్‌ను పర్యటిస్తారు. శ్రీ సంజీవరెడ్డి 4 రోజుల పాటు పర్యటిస్తారని శ్రీ అల్లూరి వెల్లడించారు.

సర్కస్ టెంటుకు నిప్పు

285 గురు సజీవదహనం; రియోలో ఘోరసంఘటన

రియోడి జనెరియో, డిసెంబర్ 18

ఇచటికి సమీపాన "బిగ్ లాప్"లో ఒక సర్కస్‌లో నిన్న నిప్పంటుకొన్న ఫలితంగా సుమారు 285 గురు చనిపోయి వుంటారని భావించబడుచున్నది. చనిపోయినవారిలో చాలామంది స్త్రీలు, పిల్లలు ఉన్నారు.

మండుతున్న బూడిదనుండిప్రాణాలతోనున్న వారిని రక్షించుటకు, శవాలను వెలికితీయుటకు ప్రయత్నాలు సాగుచున్నవి. నిప్పు అంటుకొనుటకు కారణమేమో అధికారులు పరిశోధించుట కారంభించారు.

సర్కస్ మ్యాటిన్ ప్రదర్శనను తిలకిస్తున్న 2500 మందిలో 1400 పిల్లలే యుండిరట. కన్వాస్ గోడల నుండి మంటలు 30సెకండ్లలో పూర్తి టెంటును అలముకుని మారణహోమంగాతయారయిందట.

భీకావహులైన ప్రజలు బయటికి పరుగెత్తుట పెక్కుడు మంటలకు గురి అయ్యారు. మంటలతో టెంటు కూలి పెక్కుమంది చనిపోయారు.

లక్నారం సర్‌పంచ్‌పై అవిశ్వాస తీర్మానం

(మా. వి.)

సంగారెడ్డి, డిసెం 18

గ్రామ పంచాయతీ కమిటీ లక్నారం (సంగారెడ్డి తాలూకా) సర్‌పంచ్ శ్రీ బాలలింగయ్య తన పదవిని దుర్వినియోగము చేశాడన్న నెపముపై కమిటీ మెంబర్లు అవిశ్వాస తీర్మానం చేసి తాలూకాఆఫీసరుకునివేదికను 15 వ తేదీననమర్పించినారు. అందువలనతిరిగి ఎలక్షన్ 23వ తేదీ నాడు నిర్ణయించినారు. గ్రామ పంచాయతీలో కొన్ని లెక్కలు గూడా తప్పుగా ఉన్నట్లు తెలియుచున్నది-

బేగంపేటలో వైమానికదళ శిక్షణార్థుల విడ్కోలు విన్యాసం

హైదరాబాదు, డిసెం 18

భారతవైమానికదళం శిక్షణార్థుల విడ్కోలు విన్యాసం బేగంపేట విమానాశ్రయంలో డిసెంబరు 19వ తేదీఉదయం 8-30 గంటలకు జరుగుతుంది. వైమానికదళఅధికారిఎయిర్ వైస్‌మార్షల్ ఎన్. ఎస్. గోయర్ వందన స్వీకారంచేస్తారు. కొద్దిమంది వౌకా నిబ్బంది శిక్షణార్థులు, విదేశీయ విద్యార్థులతో పాటు 79వ, 80వ కోరులకు చెందిన విమాన కోదకులు, 20వ కోరుకు చెందిన నావిగేటర్లు శిక్షణపూర్తి చేసిన వారిలో ఉన్నారు. అనంతరం జెట్ విమానాల విన్యాసం, విమానాల నమూనాల ప్రదర్శన ఉంటాయి.

ఎగువసీలేరు హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు

ప్లానింగ్‌కమిషన్ నిపుణులబృందంచే రెండు స్థలాల పరిశీలన

హైదరాబాద్, డిసెం 18

ఎగువసీలేరు హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు నిర్మాణానికై ఆంధ్రప్రదేశ్ ఒరిస్సా రాష్ట్రాలు సూచించిన స్థలాలపరిశీలించుటకు ప్లానింగ్ కమిషన్ నియోగించిన సాంకేతిక నిపుణుల బృందం మూడురోజులపాటు ఈరెండు స్థలాల పరిశీలించి నేటి సాయంత్రం ఇక్కడికి వచ్చింది.

ఈ బృందంలో ప్లానింగ్ కమిషన్ సలహాదారు బల్వంత్ సింగ్ నాగ్, మెథీరత్నా, యాదవమోహన్, కె.వి ఎస్. నాయర్ (కేంద్ర జలవిద్యుచ్ఛక్తి కమిషన్) కలరు. వీరు ఇక్కడినుండి వెంటనే ఢిల్లీకి వెళ్ళిపోయారు.

ఆంధ్ర, ఒరిస్సా ప్రభుత్వాలు రెండు గూడా తాము చూపిన ప్రదేశాలలో ప్రాజెక్టు నిర్మించిన తక్కువ ఖర్చు కాగలదని అంటున్నందున వీని తైలియముల పరిశీలనకు ఈ బృందము పంపబడినది. ఈ సాంకేతిక నిపుణుల స్థల పరిశీలన జరిపినప్పుడు అక్కడ ఉభయ ప్రభుత్వాల ఇంజనీర్‌లతో చర్చించారు-

తెలుగు దేశాన కొత్త వెలుగు

ఆంధ్ర మహాజనులకు సరి కొత్త

దినపత్రిక

ప్రజాప్రభ

రాష్ట్రం అంతటా ఏజెంట్లు కావాలి.

వివరాలకు:-

జనరల్ మేనేజర్.

ప్రజాప్రభ

లింగంపల్లి, హైదరాబాద్-27.

ఫ్రాన్సు-అల్జీరియా మధ్య సంప్రతింపులు

పునః ప్రారంభించాలని శ్రీ ఝూ సూచన

న్యూయార్క్, డిసెం 17

ఫ్రాన్సు-అల్జీరియా యేమాత్రం ఆలస్యం చేయకుండా సంప్రతింపులను పునః ప్రారంభించాలని సమితి భారత ప్రతినిధి శ్రీ సి ఎస్ ఝూ ఆశించారు. ప్రస్తుత పరిస్థితులలో అల్జీరియా సమస్య పరిష్కారానికి అవకాశాలు ఉన్నాయని ఆయన సమితి రాజకీయ సంఘ సమావేశంలో అన్నారు. అల్జీరియా ప్రభుత్వాధిపతి, డిగాలీ ఏదో ఒక పరిష్కారాన్ని చేసుకొనుటకు సుముఖులుగా ఉన్నారు. సమయాన్ని చేజారవిడిచిన పరిష్కారం దుష్కరమవుతుందని శ్రీ ఝూ చెప్పారు. పరిష్కారం కుదరకున్న అల్జీరియాను విభజించడం తగదనీ, అందువలన స్వాతంత్ర్యాన్ని తగ్గించినట్లు అవుతుందనీ, అల్జీరియన్‌ల అభిమానానికి వ్యతిరేకముగా విభజన జరిగిన శాంతికి భంగం కలుగుతుందనీ, అల్జీరియా సహరాపై అల్జీరియా ప్రభుత్వాన్ని గుర్తించుటే సమస్యా పరిష్కారమనీ, ఇదిజరిగిన అచటి ఇతర ప్రయోజనాలను సహకారసద్భావనాధించుకోవచ్చునని శ్రీ ఝూ అన్నారు.

అల్జీరియాలోని ఫ్రెంచి జాతీయులకు అల్జీరియన్‌లతో సమానప్రతిపత్తి ఉండాలని శ్రీ ఝూ తెలిపారు.

శ్రీ కొమరయ్యగౌడ్ నిరాహారదీక్ష విరమణ

హైదరాబాద్, డిసెంబర్ 18

రాష్ట్ర లఘుపరిశ్రమలు, అబ్కారీ, మద్య నిషేధ శాఖల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ చేసిన విజ్ఞప్తిదృష్ట్యా తెలంగాణాలో మద్య నిషేధ అమలు ప్రతిపాదన పట్ల నిరసన తెలుపుతూ యీనెల 10 వ తేదీనుంచి నిరాహార దీక్ష సాగిస్తున్న శ్రీ కొమరయ్యగౌడ్ తన ఉద్యమాన్ని గతరాత్రి విరమించుకొని నారింజరసం త్రాగారు. ఆయన ఉపవాస దీక్షను విరమించేసమయంలో శాసనసభ్యులు శ్రీయుతులు కొత్తూరు సీతయ్య గుప్త, పహబుద్దీన్, వాసుదేవ నాయక్ సుమిత్రాదేవి ఆల్వాల్ అఫ్‌జల్ గంజ్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎస్. బాలరాజయ్య, శ్రీ బాలరాజ్ గుప్త మున్సిపల్ కార్పొరేటర్లు శ్రీయుతులు ఈశ్వరయ్య జి. గండయ్య ప్రభృతులు కలరు.

గౌడ్ ఆరోగ్యాన్ని చూస్తున్న డా॥ విఠల్ రావు, డా॥ అక్తార్ అహ్మద్ ఆ సమయంలో అక్కడే వున్నారు.

చండీఘర్‌లో ఎలక్ట్రిక్ మీటర్ల ఫ్యాక్టరీ

హంగెరి రాయబారిచే ప్రారంభోత్సవం

చండీఘర్, డిసెం 17

తమ దేశంకన్నా రాజకీయ, సాంఘిక వ్యవస్థలు భిన్నంగా ఉన్నట్టి దేశాల ఆర్థికాభివృద్ధికి గూడా హంగెరి తోడ్పడుతున్నదని భారత దేశంలోని హంగెరి రాయబారి డాక్టర్ రాస్టోరెస్జి ఇక్కడ తెలిపారు.

ప్రయివేటు విభాగంలో హంగెరి సహకారంతో ఇక్కడ ఏర్పరచబడిన ఎలక్ట్రిక్ మీటర్ల ఫ్యాక్టరికి వీరుప్రారంభోత్సవంచేస్తూ భారత పారిశ్రామికాభివృద్ధికి ప్రజల స్థితిగతుల భాగు పరచడానికి జరుగుతున్న కృషిని ప్రస్తావించారు. రాజకీయ, సాంఘిక విధానాలు భిన్నములైనా తమదేశం ఇతర దేశాల అభివృద్ధికి యథోచితముగా తోడ్పడుతున్నదన్నారు.

భావసమైక్యతా సంఘం

త్రివేండ్రానికి ఆగమనం

త్రివేంద్రం, డిసెం 18

భారతప్రభుత్వం ఏర్పాటు చేసిన భావసమైక్యతా సంఘం నవేదిక అంతిమముగా జూన్‌లో సమర్పింపబడుతుందని సంఘాధ్యక్షులు డా॥ సంపూర్ణానంద్ అన్నారు.

డా॥సంపూర్ణానంద్, ఇతరసభ్యులు కేరళలో మూడురోజులపాటు పర్యటించుటకు నేడిచటికి వచ్చారు. వీరు యింతవరకు 8 దక్షిణ రాష్ట్రాలను దర్శించారు.

రు. 6 కే

రిస్టువాచి!

15 జ్యూయల్సు ఇన్సు వాచీలు నిలువు పూలవి— చయిస్ వర్ధతిం గు. 8/-లకే ఎన్నుంటి పోస్టేజి అదనం. ఇంగ్లీషులో పెద్ద అక్షరాలతో మీ అడ్రసు వ్రాయండి:

SWISS WATCH Suppliers, (G. P.) Faridabad, (Punjab.)

స్లవ సం॥ మార్గశిర శు॥ ద్వాదశి
ఉ 7-1 త్రయోదశి తె 6-19
కృత్తిక తె 5-17
సా వ 5-20 మొ॥ 6-56 వరకు
(శాలివాహన శకము: 28-9-1883)
19-12-1961 మంగళవారము

"అకటభవచిత్తము నిర్వికారమై భరితధృతి వివేక వినయ శాంతికమగుచు వెలింగెడు దీనికిఁ గారణమైన నిష్ఠ నెఱి యెట్టిదియో."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

19 డిసెంబర్ 1961

మంగళ వారము

గోవా విమోచనము

—(o)—

స్వతంత్ర భారత ప్రభుత్వ పదాతి, వైమానిక, నౌకా సేనలుపోర్చుగీసుసామ్రాజ్యవాదుల బానిసత్వంలో పడి మగ్గిపోవుచున్న గోవా ప్రజల విముక్తికి విజయ ధంకా మ్రోగించుచు కదలిన వన్న వార్త సమస్త భారతీయులకు, ప్రపంచ వ్యాపితముగనున్న స్వాతంత్ర్య ప్రియులకు సమధిక ఆనందోత్సాహములను కలిగించగలదు. కొద్దిరోజుల క్రిందటనే భారత సైన్యములు గోవా సరిహద్దు ప్రాంతములయందు మోహరింపబడి వున్నప్పటికిని భాతర ప్రభుత్వము సైనిక చర్యను తీసుకొనునో లేదో అను సందేహము చాలామందికి ఆందోళనను కలిగించినది. ఇక అట్టి ఆందోళనకు ఆస్కారము లేదు; భారత సేనలు ధర్మసంస్థాపనకు ఉద్యమించినవి. సునాయాసముగ పోర్చుగీసు యుద్ధోన్మాదుల, సామ్రాజ్య వాదుల సైన్యములను ఓడించి భారత సైనికులు గోవా మొదలైన బుడతకీచుల వలసలను భారత మాతృభూమిలో సంలీనము కావించగలరని ఆశించుచున్నాము. భారతదేశముతప్పని సరిగ తీసుకొనవలసి వచ్చిన యిట్టి అసాధారణ చర్యకు సంపూర్ణముగ బాధ్యత వహించవలసినది సాలాజార్ నియంత క్రిందనున్న పోర్చుగల్ ప్రభుత్వమే. గడచిన కొద్దిరోజులలో సంభవించిన సంఘటనలను, తీవ్ర పరిణామములను గమనించిన వారికి భారత ప్రభుత్వము మార్గాంతరము లేక సైనిక చర్యలను తీసుకొనవలసి వచ్చినదను సత్యము స్పష్టముకాగలదు.

పోర్చుగల్ వలసల విషయమున భారతప్రభుత్వము చూపిన ఓపిక హద్దులు దాటిపోయినది. ఇంగ్లీషు వారికి వ్యతిరేకముగా మనము హింసా ప్రయోగము చేయలేదు; అది మన విధానమే కాదు. ప్రెంచివారి విషయము కూడా అంతేనని చెప్పవలెను. మర్యాదగా, సంప్రదింపుల ఫలితముగా పుదుచ్చేరినిభారతభూభాగములో కలిపివేయుటకు ఫ్రాన్సు ప్రభుత్వము అంగీకరించియున్నది. పోర్చుగల్ కూడా బ్రిటన్, ప్రెంచి వలస వాదులు త్రోవనే నడవ గలదని భారత ప్రజలు భావించినారు. కాని సాలాజార్ బుద్ధిజాడ్యం జనితోన్మాదము అవఘటనము దాటిపోయినది. గోవా ఎదితరప్రాంతములను వలసలుగా గుర్తించుటకును సాలాజార్ అంగీకరించలేదు. ఐక్యరాజ్యసమితి వలస విధానమునకు వ్యతిరేకముగా పెక్కు తీర్మానములను కావించినది. గోవా, అంగోలా మొదలైన వలసలనుగురించిన సమగ్ర సమాచారమును అందించవలసిన దనియు, ఈ వలసల మాతృదేశాలవారితో సంప్రదింపులు జరిపి వలస విధానమును అంతమొందించ వలసినదనియు ఐక్యరాజ్యసమితి పోర్చుగల్‌ను ఆదేశించినది. కాని పోర్చుగల్ నియంతృత్వ ప్రభుత్వమునకు ఐక్యరాజ్యసమితి మాటలు తలకెక్కలేదు; ఐక్యరాజ్యసమితికి యివ్వవలసిన కనీస గౌరవమును సైతము సాలాజార్ నియంత యివ్వలేదు. గోవాప్రజల స్వాతంత్ర్యసమరము ఉధృత రూపము ధరించి, భారత ప్రభుత్వము కఠినమైన చర్యలను తీసుకొనుటకు సిద్ధమయ్యేసరికి పోర్చుగల్ నియంతకు గుండెదడదడ మొదలయినది. సమస్యను పెడత్రోవ పట్టించి కాలయాపనచేయు ఉద్దేశ్యముతో సాలాజార్ ఐక్యరాజ్యసమితి జోక్యము కొరకు ప్రయత్నించినాడు; ఐక్యరాజ్యసమితి ఆశయాలు, ఆదర్శాలపై సాలాజార్‌కు నమ్మకము కలదని వివేకముగలవారు ఎవరు నూ విశ్వసించలేరు. ఇది కేవలము సాలాజార్ టక్కరి వేషాలు. ఇన్ని సంవత్సరాల నుండి మాట్లాడకుండా చేతులు ముడుచుకొని కూర్చున్న బ్రిటన్ భారత దేశానికే శాంతి మంత్రాలను ఉపదేశించడానికి తయారయినది. కొన్ని బూజుపట్టిన ఒప్పందాల కారణముగా పోర్చుగల్ వలసలను రక్షించవలసిన బాధ్యత తమ దేశముమీద కలదని బ్రిటన్ బూకరించినది. భారతస్వాతంత్ర్య పోరాటము ముందు బ్రిటన్ సామ్రాజ్య వాదమే పటాపంచలయి పోయినది; ఇక బ్రిటన్ యితర వలస వాదులతో చేసుకొన్న ఒడంబడికలను మనము లెక్కచేయవలసిన ఆవశ్యకత యేమాత్రమును లేదు. పోర్చుగల్ సామ్రాజ్యవాదులకు అన్ని విధముల సేవచేయుచున్న మరొక దేశము పాకిస్తాన్. భారత దేశమునకు వ్యతిరేకముగ యేగడ్డిని కరువడానికైనా పాకిస్తాన్ సిద్ధమే. ఒకవైపున కమ్యూనిస్టు చైనా సామ్రాజ్య వాదులతో, మరొకవైపున పోర్చుగల్ సామ్రాజ్యవాదులతో పాకిస్తాన్ చేతులు కలుపుచున్నది; ఇదొక విచిత్రమైన కలయిక. భారత దేశము యిట్టి కలయికలు పదిజరిపినా బెదరిపోదు. భారతదేశ విధానాలకు ఆమోదించి హర్షించు స్నేహదేశాలు ప్రపంచంలో యెన్నో ఉన్నవి. పోర్చుగల్ సైనికులను,ఆయుధాలను గోవాకు తెచ్చుచున్న నౌకను సూయజ్ కాలువ ద్వారా రాకుండా ఐక్య అరబ్ రిపబ్లిక్ అటకాయించివేసినది. గోవాస్వతంత్ర ఉద్యమముయెడ ఐక్య అరబ్ రిపబ్లిక్‌కు గల సానుభూతికి యిది నిదర్శనము. ఐక్యఅరబ్ రిపబ్లిక్‌కు భారత ప్రజలందరు ధన్యవాదాలను అర్పించగలరు.

పదునాలుగు సంవత్సరాల నుండి గోవా సమస్యను శాంతియుతముగా పరిష్కరించుటకు జరిపిన కృషి పోర్చుగల్ మూఢ విధానాలవలన విఫలమై పోయినది. గోవాలో స్వాతంత్ర్య వీరులపై పోర్చుగల్ పాలకుల దమననీతి, దౌష్ట్యము, దౌర్జన్యచర్యలు, నిర్బంధ విధానాలు మితిమీరినము కావించగలరని మరొక సారి గట్టిగా ఆశించుచున్నాము.

'సమితివిజ్ఞప్తిని కూడా పోర్చుగల్ తిరస్కరించింది'

'పధ్నాలుగు సంవత్సరాలు ఓపికపట్టాం, గోవా ప్రజల ఉద్యమానికి బలకరంగా భారత సేనల్ని ఇకనడపక తప్పిందికాదు'

రక్షణమంత్రి శ్రీ మీనన్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెం 18

గోవా ప్రజల విముక్తి ఉద్యమానికి అనుగుణముగా పలస పాలన అంతరింపచేయడానికి గోవా ప్రజలకు సాయపడే నిమిత్తం నౌకా, విమానదళముల మద్దతుతో భారత పదాతి సేన 17 పటాలం మూడుచోట్ల సరిహద్దులుదాటి గోవాలో ప్రవేశించినట్లు నేటి తెల్లవారుజామున ప్రత్యేకంగా తనబసలో జరిగిన విలేఖరుల గోష్ఠిలో భారత రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ ప్రకటించారు.

భారత పదాతిసేన మేజర్ జనరల్ కాండెత్ నాయకత్వాన గోవాలోనికి నడుస్తున్నదని కూడా శ్రీ మీనన్ వెల్లడించారు. ఈసేనలవెంట ప్రత్యేక పోలీసుదళం కూడా వెళ్ళనున్నట్లు శ్రీ మీనన్ చెప్పారు.

ముఖ్యంగా సేనలు భూమార్గాన గోవాలో ప్రవేశిస్తున్నాయి కాబట్టి గోవాలో మనసేనలకు వ్యతిరేకంగా ఎట్టి దుర్ఘటనాలూ జరుగకుండా కాపాడుకుంటూ అవసరానుగుణమయిన చర్యలు తీసుకోడానికి రేర్ అడ్మిరల్ బి.ఎస్. సోమన్ నాయకత్వాన నౌకాదళం, ఎయిర్ వైస్ మార్షల్ పింటో నాయకత్వాన వైమానికదళంసిద్ధంగా సేనలను వెంటనంటి ఉంటున్నాయని కూడా శ్రీ మీనన్ తెలియజరిచారు.

సాధ్యమైనంత తక్కువ బలప్రయోగానికే పూనుకోవలసిందని భారతసేనలకు నిర్దుష్టంగా ఉత్తర్వులివ్వబడినా యని శ్రీ మీనన్ అన్నారు. మన సేనలు విదేశీ భూభాగంలోనికిపోవడం లేదు. ఐక్యరాజ్య సమితి ఛార్టరుకు విరుద్ధంగా పోర్చుగీసువారి అక్రమాక్రమణలోఉన్న భారతాంతర్భాగంలోకి నడుస్తున్నాయి. అక్కడ ప్రజలకు సాయపడడానికి పోతున్నాయి. గోవాలోకి వెళ్ళి మనసేనలు అక్కడి ప్రజల ఆచార వ్యవహారాలకు విరుద్ధముగా ఎట్టి ప్రవర్తనకూ పూనుకోరాదనీ అక్కడి వారిపై దౌర్జన్యాలకు దిగవద్దనీ కూడా ఆదేశింపబడినట్లు రక్షణమంత్రి చెల్లడించారు.

గోవాలోకి భారతసేనలు ప్రవేశించాయన్న వార్త తెలియగానే విలేఖరులు రక్షణమంత్రి ఇంటికి వెళ్ళారు. ఆ సమయంలో ఆయన హోంశాఖ కార్యదర్శి, విదేశాంగశాఖకార్యదర్శులతో సమాలోచనలలో ఉన్నారు.

పోర్చుగీసు సేనలతో సూయజ్ కాలువద్వారా వస్తున్న నౌకను రానివ్వక ఐక్య అరబ్‌రిపబ్లిక్ అడ్డగించినందుకు శ్రీ మీనన్ అభినందనలు తెలిపారు. ఆ పోర్చుగీసునౌక గోవా చేరినంతమాత్రాన భారత సేనల కృషి బెబ్బతింటుందనికాదు గాని ఎదుర్కొవలసిన కష్టాలు కొంతఎక్కువై ఉండేవని ఆయన అన్నారు.

పధ్నాలుగు సంవత్సరాలు చాలా ఓపికతో ఉన్నాం. గోవాసమస్యపై ఎంతో వెనుకముందు లాలోచించాం. ఐక్యరాజ్యసమితి ఛార్టరుకు అనుగుణముగా ఇండియాతో సంప్రతింపులకు పూనుకోవాలన్న సమితి కార్యదర్శి ఉథాంట్ అభ్యర్థనను కూడా పోర్చుగల్ ప్రభుత్వం నిరాకరించింది. ఈ పరిస్థితులలోనే ఇండియా చర్యతీసుకున్నది అని శ్రీ మీనన్ వివరించారు.

భారత నౌకాదళం సముద్రంలో నిలువబడింది. అది భారతసేనకు సహాయకంగా నిలిచిందిగాని ప్రత్యేకంగా దాడిచేయడానికి కాదు గాని భారత నౌకలమీద దాడి జరిగితే మాత్రం తిరిగి తగులవావివ్వక ఊరుకు నేదిలేదు గోవా హార్బరులో పోర్చుగీసునౌకలు మొత్తం 17 వరకూ ఉన్నాయి అవి దూరంగాఉండవలసిందని వాటి క్షేమం దృష్ట్యానే హెచ్చరించ బడింది అని రక్షణమంత్రి వివరించారు. ఆరాధనా స్థలాలను మందుగుండు కేంద్రాలుగా పోర్చుగీసువారు ఉపయోగించుకుంటున్నారట కొత్తగా కొన్ని సేనల్ని వారు తెప్పించుకున్నారు. ఏవోకొన్ని విమానాలు విమానాశ్రయాలుకూడా వారికున్నాయి. ఆవివరాలు తెలియవు. బాటిపై మనము దాడిచేయబోవడం లేదు కూడా. ఈసైనికచర్యపై ఆందోళన పడాల్సిన అవసరమేమీ లేదు అని శ్రీ మీనన్ విలేఖరులకు తెలిపారు.

అమెరికా, బ్రిటన్ తదితర దేశాల ఒత్తిడికిలోనయి భారతదేశం గోవా విముక్తికి చర్యలుతీసుకోకపోవచ్చునని ప్రకటితమయిన వార్తలపై న్యూయార్కులోని రాయబారులు కొందరు నిన్న మొన్నట్లో ఆందోళన తెలిబుచ్చి ఉన్నారు.

ఒకవేళ భారతదేశం గోవా విషయంలో చర్య తీసుకోకపోతే "శక్తియుత మయిన భారతదేశమే మమ్ము తరిమివేయలేక పోయింది, అలాంటప్పుడు స్వల్పశక్తిని కలిగియున్న ఆఫ్రికా జాతులు ఆంగోలాకు విమోచనం కలిగిస్తాయని నమ్ముతారా?" అని ఆఫ్రికాలో పోర్చుగల్ ప్రచారము మొదలుపెడుతుందని వారు అభిప్రాయ పడినారు.

ఏవో కొన్నిదేశాల ఒత్తిడికిలోనై భారతదేశం చర్యతీసుకోకపోతే అది గొప్ప తప్పే అవుతుంది. అమెరికా పత్రికలు నిజమయిన వార్తలను ప్రచురిస్తే అమెరికాప్రజాభిప్రాయం పోర్చుగీసులకు వ్యతిరేకంగాఉందని ఋజువు కాగలదు. కాని అవిధమైన వార్తలు ప్రచురించుటలేదని అన్ రాయబారి అన్నారు.

జనరల్ థాపర్ సందేశం

గోవాలో ప్రవేశించిన భారతపటాలానికి పదాతి సేనల అధ్యక్షుడు జనరల్ డి.ఎన్. థాపర్ వారు విదేశాన్ని ఆక్రమించుకోడానికి పోవడములేదనీ మన ప్రజల గౌరవ భద్రతల పరిరక్షణకు వెళ్ళుచున్నారనీ గమనించాలని కోరారు. గోవాలోని ప్రజలు మన వారేనని గమనించాలన్నారు. గోవాలో మీ ప్రవర్తనవల్ల మీ చర్యల అదర్శము, మీ విజ్ఞత, మీ విధ్యుక్త ధర్మదీక్ష, క్రమశిక్షణ ఎల్లరకు తెలియాలనికూడా థాపర్ సైన్యాన్ని హెచ్చరించారు. మీరు గోవాలో ఉన్నప్పటికీ ఇండియాలో ఉన్నట్లే, గోవా ప్రజలు మనవారే మనవారి రక్షణమేమీ కర్తవ్యము. దౌర్జన్యముతో ఎవర్నీ బాధించవచ్చు అని జనరల్ థాపర్ తెలిపారు.

భారత సేనలు గత అర్ధరాత్రి గోరై, పాలీ-కరంవెరీ, కాలే అను మూడు డామన్ గ్రామాల్లో ప్రవేశించినట్లు ప్రకటించబడింది. ఈ సేనలకు ఎట్టి నిరోధమూ, ప్రతిఘటనా సంభవించలేదట డయ్యూకుగల 24మైళ్ళ పొడవుగల సరిహద్దు వెంబడి మన సేనలు సిద్ధముగా ఉన్నాయనీ ఇంకా ఎట్టి చర్యలూ తీసుకున్నట్లు తెలియలేదనీ గతరాత్రి వర్తమానము బట్టి తెలిసింది.

అభినందనలు

బొంబాయి శాసనసభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. కె. అత్రే భారత సేనలు గోవాలోకి నడవడాన్ని అభినందిస్తూ గత 4 శతాబ్దాల చరిత్రలో యింత పటుతర నిర్ణయము తాలేనని ఇందుకు ప్రధాని నెహ్రూను, రక్షణ మంత్రి శ్రీ మీనన్‌ను హృదయపూర్వకంగా అభినందిస్తున్నానని అన్నారు. దేశసమన్వయలనేకము ఎదుర్కొంటూ అహింసా సిద్ధాంతానికి కట్టుబడికూడా ప్రధాని నెహ్రూ ధైర్యవంతమైన చర్యకు పూనుకున్నందుకు ఆయనను ప్రత్యేకంగా అభినందిస్తున్నానన్నారు.

బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ శంకరరావు దేశ్‌ముఖ్ భారత ప్రభుత్వ చర్యపట్ల హర్షము వెల్లడిస్తూ భారత స్వాతంత్ర్య పరిపూర్తికి గోవా విముక్తి అత్యవసరమన్నారు.

బొంబాయి సోషలిస్టు పార్టీ యూనిట్ కార్యదర్శి జార్జి ఫెర్నాండెజ్ ఒక ప్రకటనచేస్తూ గోవాపై చర్య తీసుకోడానికి ఒత్తిడి తెచ్చిన ప్రజల్ని, ప్రజాభిప్రాయాన్ని మన్నించిన ప్రభుత్వాన్ని అభినందిస్తున్నానన్నారు.

ప్రఖ్యాత కమ్యూనిస్టు నాయకుడు ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎస్. మిరాజ్‌కర్ యీవార్త ఒకమంచి వార్త అనీ తాను సంతోషపడుతున్నాననీ భూదాన విధానము అమలు జరిపి పోర్చుగీసువారు పలాయనము కాకుండా గోవాప్రజలు నిరోధించాలనీ అన్నారు.

పి. ఎస్. పి. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. జి. గోరే యీదినము పర్వదినమన్నారు. 410 సంవత్సరాలుగా గోవాప్రజలు కావిస్తున్న పోరాటము ఫలప్రదమౌతున్నది. సత్వరమే గోవా, డయ్యూ, డామన్‌ల ప్రజలు భారత పౌరసత్వాన్ని పొందగలరని ఆశిస్తున్నాను అని ఆయన పేర్కొన్నారు.

విదేశీయుల హర్షం

ప్రస్తుతము భారతదేశ పర్యటనలో ఉండి బొంబాయి చేరిన రష్యా అధ్యక్షుడు బ్రెజ్నేవ్ గోవా డయ్యూ డామన్‌లను విముక్త పరచడానికిగల భారతదేశాంతరమును రష్యా బలపరుస్తున్నదన్నాడు. (బ్రెజ్నేవ్ యీప్రకటన చేసే సమయానికి గోవాలోకి భారత సేనలు నడువలేదు.) నిన్న ఇండో సోవియట్ కల్చరల్ సొసైటీ ఇచ్చిన విందులో బ్రెజ్నేవ్ మాట్లాడుతూ ఆ అభిప్రాయము తెలిపాడు.

అరబ్‌లీగ్ ప్రతినిధి క్లోవిస్‌మాక్ సూరీకు ఇవ్వబడిన ఒక స్వాగత విందులో ఆతడు మాట్లాడుతూ అన్ని అరబ్ రాజ్యాలూ గోవాపై ఇండియా చర్యను హృదయ పూర్వకముగా బలపరుస్తున్నాయన్నాడు.

బ్రిటన్‌లోని పోర్చుగీసు లిబరల్స్, గోవన్లు పోర్చుగీసు అధ్యక్షుడు అమెరికో థామస్‌కు ఒక తంతి సంపుతూ వృథారక్త తర్పణము నిరోధించేందుకు తక్షణమే గోవానుండి ఉపసంహరణ జరపాలని కోరారు.

బ్రిటన్ విచారం

భారత సేనలు గోవాపైకి నడిచాయన్న వార్తపై బ్రిటిష్ విదేశాంగశాఖ గతరాత్రి వ్యాఖ్యానిస్తూ బలప్రయోగము జరిగినందుకు విచారము వ్యక్తపరిచింది. ఉభయ పక్షాలనూ ముఖ్యముగా భారత దేశాన్ని బలప్రయోగానికి దిగవద్దని తాము గత కొన్నాళ్ళుగా కోరుతూ వచ్చాం అని కూడా బ్రిటిష్ విదేశాంగశాఖ ప్రస్తావించింది.

అమెరికారాయబారి ప్రొఫెసర్ గాల్‌బ్రెత్ గతరాత్రి 8.30లకు ప్రధాని శ్రీ నెహ్రూను కలిసి రహస్య మంతనాలు జరిపాడు. ఇది ముందే ఖాయమైన సమావేశంకాదు ఇరువురూ ఏమిమాట్లాడుకున్నారో వెల్లడి కాలేదు.

గోవావిషయంలో పాక్ అధ్యక్షునిపంథా

ద్రోహవికరమైనదని శ్రీమతి అరుణా అసఫలీ

బొంబాయి, డిసెం 18

గోవా సమస్య విషయంలో పాకిస్తాన్ అనుసరిస్తున్న వైఖరిని గోవా జాతీయోద్యమసమితి అధ్యక్షురాలు శ్రీమతి అరుణాఅసఫలీ నిన్న ఘాటుగా విమర్శించారు.

ఆఫ్రో ఆసియా దేశాల దృష్టిలో తన దేశీయులు దేశద్రోహులుగా గుర్తించబడేటట్లు పాక్ అధినేత అయూబ్ ఖాన్ అవకాశం కల్పించాడని శ్రీ అసఫాలీ యిక్కడ విలేకరులతో అన్నారు.

ఆసియా ఆఫ్రికా ఖండ దేశాలలో వలసపాలనను తుదముట్టించాలన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేసే సమయంలో పాకిస్తాన్ ఆడుతున్న ఆటలను ఆసియాలో ఆత్మగౌరవంగలయే దేశమూ హర్షించజాలదని భారత భూభాగంలో పోర్చుగీసు వలస పాలనను స్థానం లేకుండా చేసినవాడే ప్రజల ఆకాంక్షలు యీదేశంలవని ఆమె అన్నారు. పాకిస్తాన్ కాలువద్వారా పోర్చుగీసు సైనిక దళాలను రానివ్వకుండా చేసినందుకు ఐక్య అరబ్ రిపబ్లిక్‌కు ప్రశంసలందజేస్తూ ఆఫ్రికా అనుమతించినట్లయితే పోర్చుగీసు ప్రభుత్వానికి అమితమైన నిరసనను తెలియచేశాయి.

భారత విమానదళంచే గోవావిమానాశ్రయంధ్వంసం

లిస్బన్ ప్రకటన: తమ విదేశీ స్థావరాల్లోని భారతీయుల్ని నిర్బంధిస్తారట

లిస్బన్, డిసెంబర్ 18

గోవా విమానాశ్రయంలోను యితర ప్రాంతాలలోను భారత విమానాలు బాంబులు వేసినందున అనేక పెట్రోలు గిడ్డంగులు దగ్ధమయ్యాయనీ మార్మ గోవాతో సంబంధాలు తెగిపోయాయనీ యీ ఉదయం పోర్చుగల్ ప్రభుత్వం ప్రకటించింది.

పోర్చుగీసు వలసలలోని భారతీయులందరూ నిర్బంధింపబడి వారిఆస్తులు స్వాధీనం చేసుకోబడగలవని కూడా ప్రకటించ బడింది.

భారత సేనలతో పోరిచూసుకుంటే పోర్చుగీసు గోవాలోని రక్షణ దళాలు చాల తక్కువగా ఉన్నప్పటికీ పోర్చుగీసు సేనలు గోవా రక్షణకయి ప్రాణాలొడ్డి పోరాడుతున్నారని కూడా లిస్బన్‌లో వెల్లడిన ప్రకటన తెలుపుతున్నది. భారత వైమానిక దళం బాంబులువేస్తున్నందున పల్వురు హతమారినట్లు అనుమానించ బడిందని కూడా పోర్చుగల్ సమాచారశాఖ కార్యదర్శి డా॥ సీజర్ మొరీరా బాట్టిస్టా తెలిపాడు. గోవాలో దక్షిణ సరిహద్దులలో పోరాటం జరుగుతున్నట్లాతడు చెప్పాడు.

ఐక్యరాజ్యసమితి భద్రతా సంఘానికి అప్పీలుచేసే విషయం పోర్చుగల్ పరిశీలిస్తున్నదనీ గోవా గవర్నర్ జనరల్ నాసిలోడిసిల్వా పారిపోలేదనీ గోవాలోనే ఉండి పోర్చుగీసు రక్షణ దళాలను నడిపిస్తున్నాడనీ కూడా డా॥ బాట్టిస్టా తెలిపాడు. (భద్రతా కారణాలకుగాను సరిహద్దు గస్తీ కేంద్రంలోని పోర్చుగీసు సేనలు ఒకరితో మీటర్ వెనుకకు వైదొలిగిందని నిన్న ఒక ప్రకటన తెలువడింది.)

గోవా విమానాశ్రయాన్ని భారత విమానదళం నాశనం చేసిందని లిస్బన్ ప్రకటనలో ప్రకటించ బడింది. బాంబింగ్ వల్ల గోవా విమానాశ్రయపు రన్‌వే పనికి రాకుండా పోయిందట.

భారత ప్రభుత్వం పోర్చుగీసు భాగాలమీద దురాక్రమణకు పూనుకున్నందున తమ విదేశీస్థావరాలలోని భారతీయులందర్ని నిర్బంధించి వారి ఆస్తుల్ని స్వాధీనం చేసుకోవాలని పోర్చుగల్ విదేశాంగమంత్రి ఆదేశించినట్లు కూడా ప్రకటించబడింది. భారతీయులు వారి ఆస్తుల్ని అమ్ముకోడం కూడా నిరోధించబడుతుందట. భారత ప్రభుత్వ చర్యవల్ల ఉద్రిక్తుల య్యే పోర్చుగల్ ప్రజలు భారతీయులపై ఆక్రమాలకు దిగితే వారు నష్టపోకుండా రక్షించడానికే యీ ఉత్తర్వు ఉద్దేశించ బడినట్లు కూడా తెలుపబడింది.

పోర్చుగీసు వలసలో మొత్తము 2809 మంది భారతీయులున్నారు.

ఎలిజబెత్‌విల్‌లో స్థానిక యుద్ధ విరమణ

సమితి కార్యదర్శి ఉథాంట్ సంసిద్ధత: ఈవారంలోనే షోంబే - అదౌలా చర్చలు?

న్యూయార్, డిసెంబర్ 18

ఎలిజబెత్‌విల్‌లో కటాంగా సేనలకు ప్రధానస్థావరంగా ఏర్పడిన యూనియన్ మినేర్ భవనాల్లోని పౌరులతో ఒకతాత్కాలిక యుద్ధవిరమణను యేర్పాటు చేసుకోవలసిందిగా సమితిస్థానిక సేనానికి సమితి కార్యదర్శి ఉథాంట్ గతరాత్రి ఆదేశమిచ్చాడు.

యూనియన్ మినేర్ భవనాలలో ఉంటున్న పౌరులు అక్కడినుండి ఖాళీ చేసి సురక్షితప్రాంతాలకు పోవడానికి అనువుగా మాత్రమే యీ యుద్ధ విరమణ ఉద్దేశించబడినట్లు సమితి ప్రతినిధి ఒకరు తెలిపారు. యుద్ధవిరమణ జరిగితే యూనియన్ మినేర్ భవనాల్లోకి తిరిగి పోకుండా పౌరులు సమితి ఆధీనములో ఉండాలి. బెల్జియన్ విదేశాంగ మంత్రి పాల్ హెన్రీ స్పాక్ కోరినప్రమ్మట ఉథాంట్ యీతాత్కాలిక యుద్ధవిరమణకు అంగీకరించాడనీ అయితే కటాంగావారు ఒప్పుకున్నదీ లేనిదీ తెలియదనీ కూడా ఆ ప్రతినిధి అన్నారు.

ఈవారంలోనే షోంబే—అదౌలా చర్చలు?

ఈవారంలోనే కటాంగాఅధ్యక్షుడు షోంబే, కాంగో ప్రధాని అదౌలాల సమావేశం జరిగే అవకాశాలు లేకపోలేదని ఎలిజబెత్‌విల్ లోని దౌత్యవర్గాలు భావిస్తున్నాయి. అదౌలా మాత్రం షోంబేను కాంగోకు చెందని యితర ప్రాంతంలో కలుసుకోడానికి ఒప్పుకోడం లేదు కాగాయిప్పుడు ఇద్దరూ సమితి నిర్వహణలో ఉన్న ఒక సైనిక స్థావరంలో కలుసుకోవచ్చునని భావించబడుతున్నది. బహుశాయీసమావేశం లియోపోల్డ్‌విల్‌కు 180 మైళ్లదూరాన ఉన్న కిటాన్‌లో జరుగవచ్చుననుకుంటున్నారు.

ఎలిజబెత్‌విల్‌లోని లిడోహోటల్ ప్రాంతంలో ఇంకా పోరాటం సాగుతూనే ఉంది. ఐదుగురు ఐరిష్ సైనికులు చనిపోయారు. చర్చిల్ ఎవెన్యూలో వెదుకుతున్న భారతగూర్ఖా దళాలకు కటాంగా కిరాయి సేనల స్థావరాల మ్యాపు దొరికింది. మందుసామగ్రిని ఆయుధాల్ని చేరవేస్తున్న కిరాయి శ్వేతసైనికులున్న బోటు కూడా దొరికింది.

మదురైలో మలయా రాజు

మదురై, డిసెంబర్ 17

మలయా రాజు యాంగ్‌డి పర్తాదే అగంగ్ నేటి ఉదయము మధురానుండి ఇక్కడికి ఐ ఎఫ్ విమానంలో వచ్చారు. మదురై కలెక్టర్ ఎస్. విశ్వనాథన్ మలయా రాజుకు, ఆతని పరివారానికి స్వాగతం చెప్పాడు.

కొన్ని పట్టణాలలో మురికివాడల నిర్మూలన

రాష్ట్రప్రభుత్వముచే పథకాల పరిశీలన

హైదరాబాద్, డిసెం 18

తిరుమలై ఆదోనిలలోమురికివాడల నిర్మూలనకువెళ్లూరు, కాకినాడ తెనాలి, మచి

ఆకాశవాణి

హైదరాబాదు-ఎ

బుధవారం డిసెంబర్ 20

405.4 మీ (740 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని: 6-55 కార్యక్రమ వివరణ 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ: 7-30 మండా బలరామశర్మ: వేణువు 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ 8-45 ప్రసార సమాప్తి.

మ: 11-40 ఉన్నత పాఠశాలలకు 12-10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ) 12-30 కార్మికులకు (విజయవాడ నుండి రిలే) 1-00 మహిళా సమాజం స్త్రీల కార్యక్రమము 1-30 పాండురంగపరాలే: సితార్ 1-50 తె-వా, 2-00 హైదరాబాదు బి పరె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాదు బి పరె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కరంబ కార్యక్రమము (ఉర్దూ) 7-00 తె-వా, 7-15 ఆదాన్ ప్రదాన్ ఆంధ్ర భాగవత్ కే ప్రసంగ్; గజరాతీ కా ఉద్ధార్, ఉదాహరణాత్మక ప్రసంగం (హిందీ), జి. వి. రామారావు 7-30 శ్రోతలుకోరిన పాటలు 8-00 నాటిక 8-30 నేతి శ్రీరామశర్మ 9-00 ఆం-వా. 9-15ఉ-వా, 9-30 (ఢిల్లీ నుండి రిలే), 10-00 పాండురంగ పరాలే: సితార్ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ: 6-30 హైదరాబాద్ ఎ పరె, 7-45 ప్రసార సమాప్తి.

8-00 హైదరాబాద్ ఎ పరె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ: 11-40 హైదరాబాద్ ఎ పరె, 12-10 షేక్ పుస్సేన్ సాహెబ్: క్లారినెట్ 12-30 హైదరాబాదు ఎ పరె, 2-00 మండా బలరామశర్మ: వేణువు 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైదరాబాద్ ఎ పరె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 హైదరాబాదు ఎ పరె, 9-15 పదములు: ఎమ్. బాలమురళీకృష్ణ 9-30 హైదరాబాద్ ఎ పరె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357. 1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాతం, సప్తపది: ఎస్. గోపాలరత్నం, తిరుప్పావై ఎమ్. బాలమురళీకృష్ణ 6-35 భక్తి రంజని (హైదరాబాద్ నుండి రిలే), 6-55 ప్రసారతరంగిణి, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 హైదరాబాద్ పరె 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ: 11-30 రాష్ట్రగీతము. 11-40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్ నుండి రిలే), 12-10 లలిత సంగీతం, 12-30 కార్మికుల కార్యక్రమము 1-30 గీత మంజరి 1-50 తె. వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 బొమ్మరిల్లు పాటలు 7-40 విరామ సంగీతం 7-45 లలితసంగీతం: ఎమ్. వి. నరసరాజు 8-00 నాటిక (మద్రాస్ నుండి రిలే) 8-30 ఆకాశవాణి వాద్య బృందం 9-00 ఆం-వా, 9-15 లలిత సంగీతం, ఎం. వి నరసరాజు 9-30 (ఢిల్లీనుండి రిలే), 10-00 మాయపరం గోవిందరాజ పిళ్ళై: వయొలిన్ జి. షణ్ముఖసుందరం: మృదంగం 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

జాతీయసమైక్యత ఆధ్యాత్మిక పునరుద్ధరణ సంస్థ

హైదరాబాద్ శాఖ ఏర్పాటు

హైదరాబాద్, డిసెంబర్ 18

హిమాయత్‌నగర్ విశ్వామిత్రాశ్రమంలో డిసెంబర్ 10 న జరిగిన బహిరంగ సభలో హైదరాబాద్ జాతీయ సమైక్యత ఆధ్యాత్మిక పునరుద్ధరణసంస్థ శాఖ ప్రారంభించబడినది. కేంద్ర సంస్థ కార్యదర్శి శ్రీ కె. వెంకటాచలంసంస్థ ఆశయములను సభ్యులకువివరించారు తదనంతరం యేర్పడిన స్థానిక కమిటికి శ్రీ బి. వి. శేషాద్రి అయ్యంగార్ అధ్యక్షులుగా ఎన్నికైనారు. యీ క్రింద వారు కార్యవర్గానికి యెన్నికైనారు: శ్రీ వై. అచ్యుత్‌రావ్ ఉస్మానియా విశ్వ విద్యాలయ లెక్చరర్ ఉపాధ్యక్షులుకుమారిలక్ష్మిదొరస్వామి అయ్యంగార్ ఎం. ఏ. కార్యదర్శి మరియు కోశాధికారి.

సభ్యులు: శ్రీమతి మాలతి శేషాద్రి అయ్యంగార్ కుమారి సీతాకుమారి వెంకటాచలం బి. ఏ. విద్యార్థిని, శ్రీమతి శారదమ్మ అచ్యుతరావ్, శ్రీమతి లీలా శేషగిరిరావు, శ్రీమతి తారా సత్యనారాయణమూర్తి, కుమారి ఇందిరా దొరస్వామి అయ్యంగార్, శ్రీ లక్ష్మణాచారి(అడ్వొకేట్) శ్రీ శ్రీ నివాసాచారి, శ్రీ మిర్జా గులాం జిలానిబేగ్, శ్రీ ఎస్. డి భరూచా, శ్రీ టి. పి గుజరాతి.

నవాబ్ నాజర్ యార్ జంగ్ (మాజీ హైదరాబాద్ హైకోర్టు జడ్జి); శ్రీ ఎ. ఆర్. కపూర్ (మేనేజింగ్ డైరక్టర్ దక్కన్ ఆర్టికల్ అండ్ అలైడ్ ఇండస్ట్రీస్).

శ్రీ ఎం. హెచ్. లతీఫ్ (కార్యదర్శి స్టేట్ బ్యాంక్ హైదరాబాద్) సంస్థ పోషకులుగా వుండనంగీకరించిరి.

ఆదౌలాతో చర్చలకు షోంబే ఇష్టత

కెన్నడీకి కేబుల్

ఎలిజబెత్‌విల్, డిసెం 18

కేంద్ర కాంగో ప్రధాని సిరిల్ అదౌలాను కలుపడానికి తాను ఇష్టపడుతున్నట్లు ఎలిజబెత్‌విల్‌కు తిరిగి వచ్చిన కటాంగా అధ్యక్షుడు షోంబే నిన్న అమెరికా అధ్యక్షుడు కెన్నడీకి కేబుల్ పంపాడు. కటాంగాలోశత్రు చర్యలను నిలిపివేయించడానికిచర్యలు తీసుకోవాలని కూడా కోరాడు.

కాథ్‌విల్ కాంగోమీదుగా సమితి విమానాలు ఎగురడాన్ని నిరోధిస్తూ కాథ్‌విల్ కాంగో అధ్యక్షుడు యూలులూ చేసిన ఉత్తర్వు సమితి ఛార్టరుకువిరుద్ధంఅని సమితికార్యదర్శి యుథాంట్ యూలులూకు తెలిపాడు

గోవా-చైనా సమస్యలు

ఇండియాకు వ్యతిరేకముగా పాకిస్తాన్ వ్యవహరించడంలేదట

కరాచి, డిసెంబర్ 18

భారత దేశానికిగల గోవా వివాదంలో పాకిస్తాన్ పోర్చుగల్‌నుగాని చైనాతో ఇండియాకు ఉత్పన్నమైన సరిహద్దు వివాదంలో చైనానుగాని పాకిస్తాన్ సమర్థించడంలేదని గోవా సమస్యను పాకిస్తాన్ గంద్రగోళంచేస్తున్నదన్న ప్రధానినెహ్రూ ఆరోపణలో నిజంలేదని ప్రసిడెంట్ ఆయూబ్‌ఖాన్ తెలిపినట్లు పాకిస్తాన్ రేడియో ఒక వార్త ప్రసారం చేసింది

ఫతేమైదాన్ క్లబ్

హైదరాబాద్, డిసెంబర్ 18

ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ కౌన్సిల్ అధ్వర్యాన ఫతేమైదాన్ క్లబ్ పేరుతో ఒక సోషల్ క్లబ్ యేర్పాటు చేయబడినది. తక్లబ్ కార్యాలయము ఫతేమైదాన్ పెవిలియన్‌లో నెలకొల్పబడినది. ఈసంస్థలో అందరూ సభ్యులుగా చేరవచ్చు. సభ్యత్వము కోరువారు ఫతేమైదాన్‌లోని స్పోర్ట్స్ కౌన్సిల్ కార్యాలయములో పొందవచ్చు.

మెసర్స్ కల్వసూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్ కమిషన్ ఏజంటు

ఫోన్ నెం.4412

హైదరాబాదు,డిసెంబర్ 18

(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు	
పాలక్కులు బియ్యం	50-00 52-00
గుజ్జులు	52-50 54-50
నెం. 19 నెంబర్లు	49-00 52-00
దొడ్డు బియ్యం	46-00 48-50
గర్కులు	47-00 50-00
నానకరాంలు	50-00 54-50
బంగారు తీగెలు	68-00 70-50
గొట్టెబియ్యం	41-00 45-00
24 నెంబర్లు	68-00 70-00
ఎస్.కె కె. బియ్యం	67-00 69-00
కొత్తసాంబర్లు	57-00 64-00
పాతసాంబర్లు	68-00 88-00
కుసుమ బియ్యం	60-50 62-50
పచ్చజొన్నలు	8-00-00 840
చట్టి జొన్నలు	88-00 86-00
తెల్లజొన్నలు	87 00 41-00
పసుపు	120-00 190-00
కందులు పెద్దవి	42-00 47-00
కందులు చిన్నవి	36-00 40-00
మినుములు	61-00 67-00
సెనగలు	46-00 52-00
పెసలు	38-00 44-00
ఉలవలు	31-00 35-00
బెల్లం	28-00 38-00
మిరపకాయలు	70-00 140-00
చింతపండు	80-00 120-00
ఉల్లిగడ్డ	14-00 17-50
యెల్లిగడ్డ	92-00 104-00
తెల్లనువ్వులు	115-00 130-00
ఆముదాలు	64-00 65-00
ధనియాలు	50-00 60-00
కుసుమలు	46-00 52-00
యిలాతిపల్కు పెద్దది	08-00 90-00
యిలాతిపల్కు సం॥ 18	72-00 78-50
బన్సి గోధుమలు	57-00 61-00
శర్బతి గోధుమలు	49-00 53-00
పత్తిగింజలు	34-00 38-00
కందిపప్పు పెద్దది	67-00 68-00
కందిపప్పు చిన్నది.	54-00 55-00
సెనగపప్పు	58-00 64-00
మినుపపప్పు	82-00 85-00
పెసరపప్పు	60-00 61-00
పల్కుమూనె 10 కిలో	17-75 17-87
కల్నిపిండి	28-12 28-25
అనుములు	36-0-0 43-00



ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ హైదరాబాదు శాఖాధ్వర్యమున యీనెల 16 న జూబ్లీ హాలులో "మార్పునందుచున్న జిల్లాఅధికారి (కలెక్టర్, డిప్యూటీ కమిషనర్) పాత్రత" అనునంశంపై యేర్పాటు చేయబడిన గోష్ఠిలో పాల్గొంటున్న ప్రతినిధులు.

మురికిపేటల అభివృద్ధి

వాటి నిర్మూలనవలె ముఖ్యమని

శ్రీ జి.నారాయణపెట్టివెల్లడి

హైదరాబాద్, డిసెం 18

అధికంగా క్రొత్త గృహాలను నిర్మించుట, పాతవాటిని అభివృద్ధిపరచుట, పరిశుభ్రమయిన నీటి సరఫరా, పౌర సౌకర్యాలు, విద్యాసౌకర్యాలు ప్రస్తుతం ముఖ్యావసరాలని మున్సిపల్ పరిపాలన డైరెక్టర్ శ్రీ జి. నారాయణ పెట్టి మురికిపేటల నిర్మూలన గోష్ఠిలో అన్నారు.

మురికిపేటల అభివృద్ధిమురికిపేటల నిర్మూలనవలె ముఖ్యమైనదే. మురికిపేటల అభివృద్ధికి సందుగొందులను వెడల్పుచేసి, రాత్రిలందు వెలుతురు తదితర పౌర సౌకర్యాలను కల్పిస్తూ క్రొత్త మురికిపేటలు తలెత్తకుండా మున్సిపల్ అధికారులు ప్రభుత్వము శ్రద్ధ వహించాలని ఆయన కోరారు.

మురికిపేటలను పరిశుభ్రముగానుంచుటకు మంచి అలవాట్లు అవసరము కనుక ప్రజలలో ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించేందుకై అన్ని విధాలా ప్రయత్నించాలని, చట్టాలకు బదులు యీ విషయములో ప్రజలకు బోధించుటవల్ల యెంతో మేలు చేకూరుతుందని మురికిపేటలవారిని ఆర్థికంగా, సాంస్కృతికంగా, నైతికంగాఅభివృద్ధిలోకి తెచ్చిన మురికిపేటల అభివృద్ధి దానంతటదే జరుగుతుందని ఆయన తెలిపారు.

శ్రీయుతులు టి. ఎస్. స్వామి, ఎన్.సూర్యనారాయణ, జె.మోహన్ రావు సి వి సుబ్బయ్య చౌధరి తదితరులు కూడ మురికిపేటల నిర్మూలన మొదలగు అంశాలపై ఉపన్యసించారు.

.....

అల్జీరియా సమరం

ఇప్పటికి 10 లక్షల మంది మృతి

న్యూయార్క్, డిసెంబర్ 18

సమితి రాజకీయ కమిటీ సమావేశంలో ప్రసంగిస్తూ ఐక్యఅరబ్ రిపబ్లిక్ ప్రతినిధి ఒమార్ హాట్సి ఏడు సంవత్సరాల నుండి కొనసాగుతున్న అల్జీరియా యుద్ధంలో ఇప్పటి వరకు పది లక్షల మంది మరణించారని చెప్పారు.

ఆదోనిలో శాశ్వాలికసబ్‌కోర్టు

హైదరాబాదు, డిసెం 18

ఆదోనిలో శాశ్వాలికముగా ఒక సబ్‌కోర్టు ప్రారంభించబడినది. ఆదోని, ఆలూరు పత్తికొండ శాలూశాలు ఈ కోర్టు అజమాయిషీలో వుంటాయి.

వెండిబంగారుధరలు

సముద్రాల రాఘవయ్య గారి చంద్రయ్య సిద్దంబర్ బజారు

ఫోన్ నెం. 4890.

హైదరాబాదు, డిసెం 18

బంగారం	121-00
అశోక్ చీప్	121-50
సవరణ	96-00
వెండి (1కిలోగ్రాంధర)	210-00
చిల్లర (10గ్రాంలధర)	2-12

సంతాన నిరోధం:

ఆపరేషన్లు

కొందరు స్త్రీ, పురుషుల అనుభవాలు

ఆపరేషనంటేసాధారణముగాఎవరికైనా భయమే. పిల్లలు పుట్టకుండా అపరేషన్లు చేయించుకున్నవారిని వారు ఆ ఆపరేషను ఎందుకుచేయించుకున్నారో, వారి అనుభవాలేమిటో అడిగి తెలుసుకుంటే ఆ భయం కాస్తా పోతోంది

మహారాష్ట్రలో 1960లో పిల్లలు పుట్టకుండా 25 వేల అపరేషన్లు చేశారు ఈ యేడాది ఆ సంఖ్య దాదాపు 40 వేలకు పెరుగుతోంది. గత కొద్దినెలలనుంచీ సంచార కుటుంబ నియంత్రణశస్త్రచికిత్సాశాఖ గ్రామసీమలలో తిరుగుతూ మగవారికి యీ అపరేషన్‌లు చేస్తోంది. ఈ అపరేషన్ చేయించుకున్నతరువాత, కొద్దిరోజులు పనిలోకి వెళ్ళకూడదు కాబట్టి, నెలసరి ఆదాయం రూ. 150/-లకు మించనివారికి పరిహారంగా 20 రూపాయలు ఇస్తున్నారు.

మహారాష్ట్రలో యీ అపరేషన్‌లు చేయించుకున్న స్త్రీ పురుషులను కలుసుకుని, వారి అనుభవాలను తెలుసుకున్న శ్రీమతి శకుంతల పరంజపే వాటిని యీ క్రింద నివేదిస్తున్నారు:

గంజల్: నేను ప్రభుత్వ రవాణా సంస్థ ఉద్యోగిని. నా భార్య పురుడు పోసుకున్నప్పుడల్లా, నాకు దాదాపు రూ. 10/-ల అప్పు అయ్యేది. నిజాయితీగా వుండాలని ప్రాకులాడేవాళ్ళలో నేనొకణ్ణి అప్పు పుచ్చుకున్న ప్రతీపైసా తీర్చేస్తేనేగాని నాకు నిద్ర పట్టదు ఆ ఋణాన్నికూడా సులభనెలసరి వాయిదాలలో పూర్తిగాతీర్చాను. "అమ్మయ్య" అనుకునేలోగా నా భార్యమళ్ళీ కడుపు. అంటేమళ్ళీఅప్పు. ఈ విధంగా పదహారేళ్ళపాటు అప్పుల భారంతో యమయాతన పడ్డాను. నాకు ఆరుగురు పిల్లలు. వారిలో యిద్దరు అప్పుడే పోయారు. నాదుస్థితి చూసి,ఒకరోజున నాయజమాని పిల్లలు పుట్టకుండా అపరేషను చేయించుకోరాదా అనినాకు సలహా యిచ్చాడు. ముగ్గురుపిల్లలుపుట్టగానే, తానుకూడా అపరేషను చేయించుకున్నానన్నాడు. ఆ అపరేషను గురించి ఆయన నాకు సవివరంగా చెప్పారు. ఆయన సలహా నాకు నచ్చింది. పైగా నాజీతము పూర్తిగా 90 రూపాయలయింది ఇక దానికి ఎదుగూ బొదుగూ లేదు. ఇక జీతం పెరుగదు కాబట్టి పిల్లలుకూడా యింకా ఎక్కువకాకూడదని నిర్ణయించుకున్నారు.

ఈ అపరేషను గురించి నామిత్రులతో ముచ్చటించాను. ఎవరికీ నచ్చలేదు"నీకేమైనాపిచ్చెక్కిందానీజీతాన్ని నాశనంచేసుకోవాలనుకుంటున్నావా?నువ్వంకుడవవ్వాలని వుందానీకు?" ఇలానన్నుకోప్పడ్డారుకూడాను వారి అభిప్రాయం సరికాదని,నాయజమానే యీ అపరేషను చేయించుకున్నారనిచెప్పి చూశాను. కాని,వారి బుర్రకెక్కితేగదా! వాళ్ళు అక్కడితో ఆగలేదు. ఈ విషయం నాటికి కాళ్ళు చాచుకున్న మా అమ్మతోచెప్పి, తల్లీకొడుకులమధ్య ఆగడం పెట్టారు మా అమ్మకు నచ్చజెప్పి, ఒప్పించేటప్పటికి తలప్రాణం తోకకువచ్చింది. నాభార్య మాత్రం ఆదినుంచీ యిందుకు సుముఖంగా నేవుంది.

నసూన్ ఆసుపత్రిలో అపరేషను చేయించుకున్నాను. 15 నిముషాలు పట్టింది. చీమ కుట్టినట్టుగానైనా వాలేదు.

రెండుగంటల తరువాత, మాయింటికి నడిచివెళ్లాను. రెండు మైళ్ళదూరము, మామూలుగా నేవుంది. రెండు రోజులు యింట్లోనే గడిపాను.అంటే, మంచం ఎక్కలేదు. అటూ యిటూ తిరుగుతూనేవున్నాను. వారంపోయిన తరువాత, కుట్లు విప్పారు. పనిలోకి వెళ్ళాను. మూడునెలల వరకూ సంగమం పనికిరాదని వైద్యుని సలహా. ఆ గడువు అయిన తరువాత. మళ్ళీ వైద్యుని కలుసుకున్నాను. నా ధైర్యము పరీక్షించి యికపైన సంగమం నిషిద్ధం కాదుఅన్నాడు. భార్యాభర్త లిద్దరం హాయిగా వున్నాం "వద్దంటే పిల్లలు" అనే బాధలేకుండా.

ఏమమ్మా, మీ అయన యింకా మగాడుగా నేవున్నాడాలేదా ఏమైనా భేదం కనిపించిందా అని మీ కోడలిని అడిగి తెలుసుకోవేఅని ఒక నెల్లాళ్ళు పోయినతర్వాత మాఅమ్మతోఅన్నా. మాఅమ్మ అన్ని విషయాలూ అడిగి తెలుసుకుంది. మొదట్లో యిందుకు ఒప్పుకోనందుకు శానెంతోచిన్నబుచ్చుకుంది

పాటిల్: కొల్లాపూరుకు చేరువలో నేనొక సన్నకారు రైతును. నాకు ఇరవైయవయేట పెళ్ళయింది. ముప్పై యోయేడు వచ్చేటప్పటికి ఆరుగురు పిల్లలు. నేను యాభయ్యోపడిలోకి వచ్చేసరికి పరిస్థితి ఎలా వుంటుందాఅని వాపోయేవాడిని. ఇంతలోకే, మా ఊరికిజిల్లా ఆరోగ్యశాఖాధికారినచ్చాడు. శాంబూలం నములుతూ సంతాన నిరోధాన్ని గురించీ. ఆపరేషన్‌లు గురించీ మాకు చాలా చెప్పారు. నేను అపరేషను చేయించుకోవాలని నిర్ణయించుకున్నాను. నాతోబాటు మరో ఇరవై మంది కూడా అలాగే నిర్ణయం చేసుకున్నారు. ఫారాలమీద సంతకాలు పెట్టి ఆయనకిచ్చాం.

మా ఊరికి 1న్నర మైళ్ళ దూరంలో వున్న గాంధీనగర్ ఆరోగ్య కేంద్రంలో అపరేషన్‌లు, ఫలానారోజున రావలసిందని మాకు చెప్పారు ఆనాడే మేమంతా బయలుదేరి వెళ్ళాం. కాని, ఆ కేంద్రం చేరవవుతున్న కొద్దీ, మాకు గుండెదడ ఎక్కువయింది. అక్కడికి వెళ్ళాకకూడా మీరు ముందు అంటే మీరుముందు అని వాదం వేసుకున్నాం కాని, ఆ ఫారంమీద మొదట సంతకం పెట్టింది నేనే కాబట్టి, ధైర్యం చిక్కబట్టుకుని నేనే ముందంజ వేశాను. డాక్టరు నాతో మాట్లాడుతున్నట్లే వున్నాడు. నాకేదో గుచ్చుకున్నట్లు అయింది. కొద్దిసేపటికి "డాక్టర్ బాబూ యీ అపరేషన్ యింకా ఎంతసేపు పడుతుంది" అని అడిగాను. "అంతా అయిపోయింది. ఇక నువ్వు వెళ్ళవచ్చు" నన్నారు డాక్టరు.

కృష్ణాబాయి: మా దికొండ ప్రాంతము. పొట్టకూటికి మేము పూనా వచ్చాము. మా వారికి పెద్దమొత్తం ఉద్యోగము లేదు. అప్పుడప్పుడు ఏదో పని దొరికేది. పొయ్యిలో పిల్లి లేచాలంటే, నేనుకూడా అయింటా అయింటా దాసీపని చేయవలసివచ్చేది. రెండేళ్ల కొకసారి శానుపుకూడాను అయిదుగురు పిల్లలు పుట్టిన తరువాత, ఆరోసారికూడా నెలతప్పాక, ఇంక అసుపత్రికి వెళ్ళి పురుడు పోసుకుని అపరేషను చేయించుకోమని వారు సలహా ఇచ్చారు. అసుపత్రికి వెళ్ళాను. నా ఒంట్లో రక్తము చాలినంత లేక పోవడముచేత, గాన్పుకుముందే చాలా ఇంక్షన్లు పుచ్చుకోవలసి వచ్చింది.

సుఖప్రసవమయిన తరువాత, నా ప్రక్క మంచంమీదవున్న అమ్మ యిక ముందుజరిగే అపరేషనును గురించి భయపెట్టడం మొదలుపెట్టింది." మన లాంటి వాళ్ళకి రెక్కాడితేగానిడొక్కాడదు. ఈ అపరేషనుతో నీశక్తిచచ్చిపోతుంది అప్పుడు నీ పిల్లలకింతగంజి ఎవరుపోస్తారమ్మా" అంటూ నన్ను నిరుత్సాహపరిచింది. నేనీ విషయంలో ఒక నిర్ణయానికి యిటివరకే వచ్చానని, నాకీ సలహాయిచ్చిన డాక్టర్లు నాకు శత్రువులుగారనీ, పోషించే స్తోమతు లేనప్పుడు ఎక్కువమంది పిల్లలెందుకని ఆమెకు జవాబుచెప్పాను.

ప్రసవమయిన మూడో రోజున నాకు అపరేషనయింది. నిజానికి అయినట్లే తెలియలేదు. అపరేషను అయిన రెండురోజులకు మాత్రం నాకు కొంచెం బాధ అనిపించింది. పిదపరోజున కుట్టువిప్పారు. పదకొండో రోజున మెట్లుదిగి ఇంటికి వెళ్ళగలిగాను అన్నంపండుకుంటున్నాను. పిల్లల నందరినిసవరించుకుంటున్నాను. రెండు నెలలలోనే యథాప్రకారం, పాలు గిళ్ళవనికూడా చేయగలుగుతున్నాను.

మా అమ్మ యిద్దరి పెళ్ళిళ్ళు చేశాను. వారికి కాన్పువచ్చినప్పుడు వెళ్ళి సహాయపడ్డాను. వాకు అపరేషనయిందిగానీ, లేకపోతే వాళ్ళతో బాటు నాకుకూడా పటా కాన్పులే గదా అది ఎంత సిగ్గుగా వుండేది. ఈ యస్సులో కూడా చంటి పిల్లలకువ పాలిచ్చుకుంటూ ఉంటే నా అల్లుళ్ళు ఏమనుకుంటారు. మా పెద్ద యి అత్తగారి పరిస్థితి సరిగ్గా ఇదే. ఎంత సిగ్గులేదో. నాసలహా అవిధేయి కక్కనే లేదు

అపార్థిత: నాకు నల్గురు పిల్లలు. మళ్ళీనెల తప్పింది. మా వారికి తెల్లంటోకుడుకాణంలో సంచులు కుట్టేవని. ఒక్కొక్క సంచి కుట్టినందుకు ఒక్కొక్కఅణా ఇస్తారు. ఒక్కొక్కప్పుడు ఆయనకు పనివుండేది కాదు. ఇంతా, ఇంతావున్న నా అయిదుగురి పిల్లల్నిచూసి, నాకు పనిఎక్కడఇస్తారు కొన్నిరోజులు మాకుపస్తే. ఒకరోజున ఎవరో ఇద్దరు స్త్రీలు మా ఇంటికివచ్చి పూనాలో కె ఇ. ఎం. ఆసుపత్రికి వెళ్ళి యీ శాన్పుబాగానే అపరేషన్ చేయించుకో అమ్మాఅని సలహా ఇచ్చారు.

నేను అందుకు సుముఖముగానే ఉన్నా, మా వారుమాత్రం ఆ పక్షంపై సంతకం చేయడానికి ఇష్టపడలేదు. పిల్లలు కనేదీ, ఆహారం మోసేదీ నేనూ. ఆ కష్టమేమిటోనాకు తెలుసు, నానాటికీ నాశరీరం బలహీనపడుతోంది నాకు ఇక పిల్లలువద్దు బాబూ అని వారికి చెప్పాను. చిట్టచివరకు ఆయన అందుకు అంగీకరించారు.

గర్భిణీగా వున్నప్పుడే బలంకోసం చాలా ఇంజక్షన్‌లు తీసుకున్నాను. మా చుట్టాలు ఎంత భయపెట్టినా, నా ధైర్యం సడలిపోలేదు. అయితే శాన్పు రాగానే అపరేషను చేశారు. నా వెన్నుమీద ఒక ఇంజక్షను తీశారు ఆపైన నాకు బాధే తెలియలేదు. అరగంటలో అపరేషను అయిపోయింది.

ఒక్కొక్కరోజు మాత్రం నాకుకొంచెం బాధ అనిపించింది. పదోరోజున కుట్లు విప్పారు. నేనిలా అపరేషన్ చేసుకున్నట్లు మా పేటలో ఎవరికీచెప్పవద్దనీ లేడీడాక్టరుకు చెబితే ఆమెకోపగించుకుని నువ్వేమీ పాపం చేయలేదులే. ఎందుకు భయపడతావు అంది. పైగా చుట్టుపక్కల అమ్మలక్కలకు యీ అపరేషను అవసరాన్ని గురించి నచ్చజెప్పమని కూడా చెప్పింది. నేనూ మా వారుకూడా అలాగే నలుగురికి చెప్పి నచ్చజెబుతున్నాం.

నేనిప్పుడు ఆసుపత్రిలో ఆయాగా పనిచేస్తున్నాను. అది ఎంతో భారమైన పని. అపరేషను అయిన తరువాత నా ఆరోగ్యం కూడా బాగు పడింది. ఎంతబరువయిన పనిఅయినా యిట్టే చేయగలుగుతున్నాను. ఆ నాడు మా యింటికివచ్చి యీ అపరేషనుగురించి నాకు సలహాయిచ్చిన ఆయిద్దరుస్త్రీలకు నేనెంతో ఋణపడివున్నాను.

సమితికి పోర్చుగల్ అపీలు

అమెరికా ఉద్దేశం

వాషింగ్టన్, డిసెం 18

గోవాపై భారతప్రభుత్వం సైనిక చర్య తీసుకొన్నందున ఏర్పడే పరిస్థితుల్ని గురించి అమెరికా విదేశాంగ శాఖ కార్యదర్శి డీన్ రస్క్ తన ప్రధాన సలహా దార్లతో గతరాత్రి చర్చించినట్లు అభిజ్ఞ వర్గాల ద్వారా తెలిసింది.

పోర్చుగల్ ప్రభుత్వం ఏదయినా చర్య తీసుకుంటుందేమో చూడాలని అమెరికా భావిస్తున్నట్లుకూడా తెలుస్తున్నది.

హుసేనీఆలం ఉపయెన్నికకు

కాంగ్రెస్ అభ్యర్థిగా ఖుర్షీద్ ఎంపిక

హైదరాబాద్, డిసెం 18

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు హుసేనీఆలం నియోజకవర్గంనుండి ఉపయెన్నికలోపోటీచేయుటకు కాంగ్రెస్ అభ్యర్థిగా జాంబాగ్ మండల్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి మీర్ ఖుర్షీద్ ఎన్నుకోబడ్డారు. మజ్లిస్ టికట్‌పై యెన్నుకోబడిన అబ్దుల్ ఖుదూస్ అకాలమృత్యువువల్ల యీ ఉపయెన్నిక అవసరం యేర్పడింది.

నేటి రాత్రి
వినస్ పిక్చర్స్
పెళ్ళికానుక
(తెలుగు)

తా: నాగేశ్వరరావు, బి. సరోజాదేవి, రేలంగి, గుమ్మడి, జగ్గయ్య, కృష్ణకుమారి, గిరిజ.
దర్శకత్వం: శ్రీధర్
రాజేశ్వర్
సికింద్రాబాద్
ఆటలు: 6-00, 9-30.
—నవయుగ విడుదల.

4 వ వారము
కె. ఎస్. ఫిలిమ్స్:
ఝుమ్రూ
తా: మధుబాల, కిషోర్ కుమార్, చంచల్, జయంత్, లలితాపవార్, సజ్జన్.
దర్శకత్వం: శంకర్ ముఖర్జీ
సంగీతం: కిషోర్ కుమార్
ప్రభాత్ - హైదరాబాద్
ఆటలు: 6-30, 9-30.
—విజయ విడుదల.

10 వ సంయుక్త వారం!
రాజశ్రీ వారి
శభాష్ రాజా
దర్శకుడు రామకృష్ణ
తా: నాగేశ్వరరావు, శాంతారావు, రేలంగి, రాజసులోచన, దేవిక.
అశోక్ అలంకార్
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 6-15, 9-30
శ్రీరాజరాజేశ్వరీ పిక్చర్స్ విడుదల

నేటి నుండి గురువారం 21 డిసెంబర్ వరకు
ప్రతి రోజు 2-30 కు ప్రత్యేక మ్యాటినీ
దొంగ లున్నారు జాగ్రత్త
తా: జగ్గయ్య, గిరిజ, రాజనాల, గుమ్మడి, జి వరలక్ష్మి, రమణారెడ్డి.
కమల్ టాకీస్
చాదర్ ఘాట్.

8 వ సంయుక్త వారం!
హైదరాబాద్ మూవీస్ వారి
పెళ్ళికానిపిల్లలు
దర్శకత్వం: సి.యస్.రావు
తా: జగ్గయ్య, గుమ్మడి, శాంతారావు, రమణారెడ్డి, చలం, పద్మనాభం, పాండు నాథ్, రామకృష్ణ, జమున, సూర్యకాంతం, సూర్యకళ, రాజశ్రీ, పద్మిని ప్రియదర్శిని, పార్వతి, కృష్ణవేణి.
సాగర్ హైదరాబాద్ ఆటలు: 2-30, 6-00, 9-30.
చిత్రా సికింద్రాబాద్ ఆటలు: 6-00 మరియు 9.30.
మరియు శ్రీనివాస్ వరంగల్
రాధాకృష్ణ మహబూబ్‌నగర్
—రామకృష్ణా పిక్చర్సు విడుదల.

శివమహత్తర వారము
శేఖర్ ఫిలిమ్స్
చిన్నన్న శపథం
(తెలుగు)
దర్శకత్వం: టి. ప్రకాశరావు.
తా: బి. సరోజాదేవి, జెమినీగణేశన్, నంబియార్.
కమల్ హైదరాబాద్ మరియు రాజరాజేశ్వరి వరంగల్
ఆటలు: 6-00 మరియు 9-30. —అన్నపూర్ణా పిక్చర్స్ విడుదల.

5 వ సంయుక్త వారము
రఘురామ్ ఫిలిమ్సు:
తండ్రులు కొడుకులు
తా: కృష్ణకుమారి, శాంతారావు, పద్మనాభన్, గుమ్మడి, చలం, ప్రభాకరరెడ్డి (హైదరాబాద్). నూతన నటి "శారద"
దీపక్ - హైదరాబాద్ లక్ష్మి - వరంగల్.
ఆటలు: 6-15 మరియు 9-30.
—వాణి ఫిలిమ్స్ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

ఎల్లప్పుడు శ్రావ్యముగా వినండి:

6 వాల్స్ ఎ. సి. 5 బ్యాండ్స్ లక్క వేయబడిన టుటోన్ వుడెన్ క్యాబినెట్. ధర: రు. 370/- నెట్
సెంట్రల్ ఎక్సైజ్‌డ్యూటీమరియు స్థానిక పన్నులు అదనం.
బి. ఎస్. 5 మోడల్

'ఐదేళ్ళలో వైదొలుగు తామని పోర్చుగల్ ఒప్పుకుంటే పోయేది'

వాషింగ్టన్‌లో భారత దౌత్య వర్గాల అభిప్రాయం

వాషింగ్టన్, డిసెం 18

ఐదేళ్ళలోగా తమ భారత లంకల నుండి వైదొలగడానికి పోర్చుగల్ ఒప్పుకొని ఉంటే ఇండియా ఇప్పుడు సైనిక చర్యకు దిగేదికాదని వేచి ఉండేదని ఇక్కడి భారత రాయబార వర్గాలవారు గతరాత్రి తెలిపారు. పోర్చుగీసు ప్రభుత్వం గోవావిముక్తికి ఒక కాల నిర్ణయం తెలుపనందుననే ఇండియా సైనిక చర్యకు దిగిందని ఈ వర్గాలన్నాయి.

ఇరవై నాల్గుగంటల్లో భారత సేనలు గోవా, డయ్యూ, డామన్‌లను స్వాధీన పరచుకోగలవని ఆశిస్తున్నామనీ రహస్య గోవా జాతీయోద్యమ కార్యకర్తలు భారత సేనలకుతోడ్పడుతున్నారనీ ఇక్కడి భారత వర్గాలు తెలిపాయి.

అయితే ఇండియా సైనిక చర్యకు దిగినందుకు అమెరికా విదేశాంగశాఖ ఉన్నతోద్యోగులు విచారం వెల్లడించారు. కొన్ని వారాలనుండి యుద్ధానికిదిగవద్దని ఇండియాను అమెరికా కోరుతున్నట్లు వారన్నారు.

గోవా బ్యాంకుల్లో ధనం లిస్బన్ చేరవేత

న్యూఢిల్లీ, డిసెం 18

గోవా బ్యాంకుల్లోఉన్న భారీ మొత్తంను ఇతర సొమ్మును విత్ డ్రా చేయడం జరుగుతున్నదనీ అదంతా కరాచీ మీదుగా లిస్బన్‌కు పంపబడుతున్నదనీ ఆలిండియా రేడియో పేర్కొన్నది.

విచారం అను పట్నం పోర్చుగీసు దళాలచే ధ్వంసం చేయబడింది. ఇలాగే మరికొన్ని కేంద్రాలనుకూడా ఆ దళాలు ధ్వంసంచేసిపారిపోతున్నట్లు కూడా తెలుపబడింది.

మూడవ క్రికెట్ టెస్టు డ్రా

న్యూఢిల్లీ, డిసెంబర్ 18

ఇంగ్లాండు-భారతజట్టుల మధ్యఇచట జరిగిన మూడవ క్రికెట్ టెస్టుమ్యాచ్ కూడ డ్రాగా ముగిసింది. భారతజట్టు 486 పరుగులుచేయగా ఇంగ్లాండు 9 వికెట్ల నష్టానికి 256 పరుగులు చేసింది.

హోమియోపాథిక్ సంపూర్ణ రామాయణం

గేవాకలర్‌లో (హిందీ)

13 వ వారం

కృష్ణా

గుల్జార్ హౌజ్, హైదరాబాద్

ఆటలు: 2-30. 6-00 9-30.

6 వ వారం:

సైదియా- ఔరంగాబాద్.

నేటి నుండి:

సిటీ- రాయ్‌చూర్

తదుపరిమార్పు:సుందర్ -ఖమ్మం

(తెలుగు చిత్రం)

చిత్రా డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

గోవాపై సైనికచర్యకు కాంగ్రెసు కార్యవర్గం సంతృప్తి

న్యూఢిల్లీ, డిసెం 19

నేడిక్కడ సమావేశమైన కాంగ్రెసుకార్యవర్గం గోవాపై సైనిక చర్య తీసుకున్నందుకు సంతృప్తినిప్రకటించినట్లుతెలిసింది

నేడు కాంగ్రెసు కార్యవర్గ సమావేశం ప్రధాని శ్రీ నెహ్రూ బసలోనే జరిగింది. ప్రభుత్వ చర్యను గురించి ప్రధాని కొద్దిగా ప్రస్తావించడమేతప్ప గోవాపై పెద్దచర్చ జరిగినట్లేదట గోవా సమస్య కొత్తదికాదనీ ఇప్పటి పరిస్థితినిబట్టి ఆ సమస్య పరిష్కార మార్గంలో ఉన్నదని ప్రజలందరికూ తెలిసినదేననీ హైకమాండు ప్రతినిధి ఒకరన్నారు.

కాంగ్రెసు పాట్నా మహాసభలో గోవాపై ఒక తీర్మానం, విదేశాంగ వ్యవహారాలమీద మరో తీర్మానం తేవడానికి నేడు కాంగ్రెసు కార్యవర్గం నిర్ణయించింది. జనరల్ ఎన్నికల దృష్ట్యా ఓటర్లకు కాంగ్రెసు కావించే విజ్ఞప్తి కూడా ఒక తీర్మానరూపంలో రాగలదట.

నేడు జరిగిన గంటన్నర సమావేశానికి శ్రీయుతులు నెహ్రూ, మురార్జీ, సంజీవరెడ్డి, లాల్ బహద్దర్ శాస్త్రి, ఇందిరాగాంధి, కామరాజ్ నాడార్, ఢేబర్, డా॥ బి. సి. రాయ్, జగజీవన రామ్‌లు హాజరయ్యారు.

పాట్నా కాంగ్రెసు మహాసభల కార్యక్రమం కొద్దిగా మార్చబడింది. కాగా జనవరి 4 సాయంత్రం ఎ.ఐ.సి.సి. పాట్నాలో సమావేశమౌతుంది. (అసలు అయితే ఎ.ఐ.సి.సి. ఆ ఉదయమే సమావేశం కావలసి ఉండేది.) ఇందువల్ల కాంగ్రెసు కార్యవర్గము తీర్మానాల స్థిరీకరణకై జనవరి 4 ఉదయము సమావేశమౌతుందనీ బహిరంగసభ 5వతేదీ సాయంత్రం జరుగుతుందనీ ఎ.ఐ.సి.సి. కార్యాలయము పాట్నాకు జనవరి 1న తరలింపబడుతుందనీ యీవేళ ప్రకటించబడింది.

.....

గుడంబా ఉత్పత్తిపై సత్వర నిరోధ చర్యలు

గైకొనాలని మద్యవ్యాపార కంట్రాక్టర్ల అభ్యర్థన

హైదరాబాదు, డిసెం 18

జంటనగరాలలో జట్టీల ద్వారా దొంగతనముగా సాగుతున్న కాపు సారా ఉత్పత్తిని వెంటనే నిరోధిస్తూ మద్యంపై రేషనింగ్, డ్యూటీ మొదలైనవాటి అమలుకు వెంటనే చర్యలు తీసుకోవాలని జంటనగరాలకు చెందిన మద్యవ్యాపార కంట్రాక్టర్లు నేడు యిక్కడ రాష్ట్ర రెవిన్యూబోర్డులోని అబ్కారీ శాఖకుచెందిన సభ్యునికలుసుకొని అందచేసిన మెమోరాండంలో పేర్కొన్నారు. గతంలో ఈయేడాది మద్యవ్యాపారానికి కల్పించినఅదనపు రేషన్ సౌకర్యాన్ని రద్దు చేయవచ్చునని వారు దానిలో సూచించారు. చర్యలుతీసుకొనివడంలో ధరావత్తు కట్టిన సొమ్ము వాపసు ఇమ్మని అర్థించారు.

గతఆగస్టు 28న 1961-62 సంవత్సరానికి మద్యదుకాణాలకొరకుఇక్కడ జరిగిన అబ్కారీ వేలం పాటలందు మద్యం రేషనింగ్ విషయంలో కనిపించిన హామీ పెంపువలన వ్యాపార కంట్రాక్టర్లు పాటపెట్టుటకు యిష్టపడిముందు రాలేదని ఆరోజున అధికారులు దూల్‌పేటలోని జట్టీలలో దొంగతనముగా తయారయ్యే గుడంబా సరుకు (కాపు సారా)ను నిరోధించగలమని యిచ్చిన హామీలు మూడునెలలుగడచినా కార్యరూపం కాలేదనీ యీ అంశాలను వాడు వేలంపాట సమయంలో హాజరైన వారినుంచి రాబట్టుకోవచ్చునని ఈ ప్రతినిధులు తమ మెమోరాండంలో తెలిపారు.

జిల్లా కలెక్టర్‌కు వీడ్కోలు

జిల్లా పశుసంవర్ధక శాఖ సిబ్బందిచే

మహబూబ్‌నగర్, డిసెం 18

జిల్లా కలెక్టర్ శ్రీ ఖాజా మహబూబ్ హుస్సేన్ రాష్ట్ర రెవెన్యూ బోర్డు జాయింటు సెక్రటరీగా బదిలీ అయి వెళ్ళుతున్న సందర్భంలో ఆయన గౌరవార్థం జిల్లా పశు సంవర్ధకశాఖ సిబ్బంది సంఘం షీప్ బ్రీడింగ్ ఫారం ఆవరణలో వీడ్కోలు విందు చేశారు. జాయింట్ కలెక్టర్, పోలీసు సూపరింటెండెంటు జిల్లా అధికారులు కార్యక్రమానికి హాజరైన ప్రముఖులలో కలరు. వీడ్కోలు విందుసభలో సంస్థ కార్యదర్శి జిల్లా కలెక్టర్‌కు వీడ్కోలు పత్రం అందచేశారు. సిబ్బంది సంస్థ అధ్యక్షులు సభలో కలెక్టర్ సేవానిరతిని పేర్కొంటూ ఆయనను అభినందించారు ఖాజామహబూబ్‌హుస్సేన్ తమకు జరిపిన గౌరవానికి ఉచితరీతిని జవాబు చెప్పారు.

...—

భువనగిరిలో సాలు పెరుగు సహకార విక్రయ కేంద్రం

భువనగిరి, డిసెం 18

భువనగిరిలోని నెహ్రూ రోడ్డులో నూతనముగా నెలకొల్పబడ్డ గోపాల పాలు పెరుగు సహకార విక్రయ కేంద్రాన్ని యీనెల 14న స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ ముత్యాల శరభయ్య ప్రారంభోత్సవము చేశారు. ఈ సందర్భములో జరిగిన సభలో శ్రీ డి. పాపయ్య సభికులనుద్దేశించి ప్రసంగించారు. సభకువచ్చిన వారిలో సుమారు 150 మంది యాదవులు కలరు. సభఅనంతరం ఆహూతులకు తేనీటి విందుచేయబడినది.

పిల్లవాడి జాడకొరకు విజ్ఞప్తి

భువనగిరి రైల్వే స్టేషన్ రోడ్డు ప్రాంతానికి చెందిన హరిజనుడు ముత్తయ్య ఇలా వ్రాస్తున్నాడు:

నావిల్లవాడయిన అంజయ్య ఈనెల 14వ తేదీ సాయంత్రం యింటినుంచి ఆడుకొనుటకు బయటకువెళ్ళి తిరిగి రాలేదు. దానివల్ల వానితల్లి పిల్లవానికొరకు దిగులు పడుచున్నది. కాన దయయుంచి యీ పిల్లవాడు యెవరికయినా కనపడితే మాకు అప్పగించమని ప్రార్థిస్తున్నాను.

సీతారాంబాగ్‌లో శ్రీమహా విష్ణుక్రతువు

హైదరాబాద్, డిసెం 18

అట్టగ్రహకూట దుర్యోగ నివారణకై సీతారాంబాగు దేవాలయములోవిష్ణుయజ్ఞ నిర్వాహకసమితి ఆధ్వర్యాన యీ నెల 29 నుంచి నిర్వహించబడే అఖండ విష్ణుసహస్రనామ పారాయణ సప్తాహ సందర్భంలో శ్రీ మహావిష్ణు యజ్ఞం జరుగుంది. రోజూ ఉదయం 9 గంటలనుంచి సాయంత్రం 5 గంటల వరకు యీ క్రతువు సందర్భంలో అర్చనలు, సహస్రనామపారాయణ, హోమాదులు నిర్వహించబడతాయి.

రాకపోకలు

ఆర్థిక న్యాయశాఖమంత్రి శ్రీ కాసుబ్రహ్మానంద రెడ్డి డిసెంబరు 19వ తేదీన ఉదయం 8-30 గంటలకు బైలుదేరి వీరినగర్ వెళ్తారు. అక్కడినుండి భోనగిరి, ఆలేరు, నెమిల, గోలనొండ, నేలకొండపల్లి, ఖమ్మం, మధిర, బూర్గంపాడు, ఇల్లెందు, కొత్తగూడెం, కల్లూరు, తిరువూరు, విజయవాడ, రాజమండ్రి, పరంగల్లు, అజ్జాయెపాలెం, మహబూబాబాదు, ప్రాంతాలలోపర్యటించి, డిసెంబరు 24వ తేదీన హైదరాబాదు తిరిగివస్తారు. మరునాడు మధ్యాహ్నము 3గంటలకు బైలుదేరితుమ్మలగూడెం, రామన్నపేట, యల్లారెడ్డిగూడెం, ప్రాంతాల్లో పర్యటించి, అదేరోజు రాత్రికి హైద్రాబాదుకు తిరిగి వస్తారు.

డయ్యూ, డామన్ మన సేనల వశం

గుజరాత్ ముఖ్యమంత్రి ప్రకటన

పన్నెండుగంటల్లోనేగోవాలో 30 మైళ్లవరకూ ఆక్రమణ

బొంబాయి, డిసెం 18

పోర్చుగీసు లంకలు డయ్యూ, డామన్‌లను భారత సేనలు ఎట్టి ప్రతిఘటనా లేకుండానే స్వాధీనం చేసుకున్నాయనీ, అక్కడి పరిపాలనా వ్యవహారాల నిర్వహణకు గుజరాత్ ప్రభుత్వం త్వరలోనే అధికారుల్ని నియమించగలదనీ గుజరాతు ముఖ్యమంత్రి డా॥ జీవరాజ్ మెహతా బరోడాలో ఈ మధ్యాహ్నం అధికారికముగా ప్రకటించారు.

కార్వార్ సరిహద్దులనుండి గోవాలోకి నడిచిన మనసేనలు దాదాపు 30 మైళ్ళ వరకూ చొచ్చుకు పోయాయనీ, విముక్త ప్రాంతంనుండి రాకపోకలకు కొన్ని మోటార్లను సిద్ధపరచాలని మైసూరు ప్రభుత్వాన్ని కేంద్రం ఆదేశించిందనీ బెంగుళూరునుండి తెలిసింది.

భారతసేనలు గోవాలోకి చొచ్చుకుని పోతున్నాయి. ఈ ఉదయం సరిహద్దులలో భారత సేనలకు లొంగిపోయిన కొందరు సైనికుల్ని -వీరు పోర్చుగీసు సైనిక దళాలకు చెందినవారే- బెల్‌గాంకు చేర్చారని ఒకవర్తమానం చేరింది.

బెల్‌గాంలో చాలామంది ఈవేళ గోవారేడియో ట్యూన్ చేయగా అక్కడినుండి ఏమీ రాలేదు. ఆ స్టేషన్ నిశ్శబ్దంగాఉంది. బహుశా గోవా జాతీయ వాదులు గోవా రేడియో స్టేషనును ధ్వంసంచేశారేమోనని బెల్‌గాం వాసులు భావిస్తున్నారు.

శత్రువిమానం ఏదీకూడా దిగడానికి వీలులేకుండా గోవా విమానాశ్రయాల్ని బాంబులువేసి భారతవిమాన దళం ధ్వంసంచేసినట్లు బెల్‌గాంకు వార్తలు చేరాయి.

అంజదేవ్‌లో కొద్ది పోరాటం

అంజదేవ్ దీవిమీద కనిపించిన ఒక తెల్లజెండాను చూసి భారత నౌకాదళానికి చెందిన నావికులు కొందరు దానిమీదకు దిగారనీ, అక్కడి పోర్చుగీసు సేనలు కాల్పులు జరిపాయనీ, తిరిగి మనవావికులు కాల్పులుసాగించుకుంటూ ముందుకునడిచారనీ తెలిసింది అంజదేవ్ దీవిలో కొద్దిగాపోరాటంజరుగుతున్నదట. తెల్లజెండా చూపి తమను మోసగించినందుకు భారతనౌకాదళం అక్కడి పోర్చుగీసు దళాలకు తగు బుద్ధిచెప్పగలదనే తెలుస్తున్నది.

భారతసేనల ప్రగతి

గోవా డయ్యూ, డామన్లలో ప్రవేశించిన భారత సేనలు పోర్చుగీసు లంకలలో తమ కందివ్యబడిన లక్ష్యం ప్రకారం చొచ్చుకొని పోతున్నపనీ నేటి మధ్యాహ్నానికి గోవాలోని సేనలు 8 మైళ్ళు లోనికిపోయి లోవెం అను స్థావరాన్ని వశపరచుకున్నాయనీ ఢిల్లీకి వార్తలు చేరాయి. ఈ సేనలు అక్కడికి 20 మైళ్ళ దూరానగల పోండా వైపునకు పురోగమిస్తున్నాయి. కార్వార్ నుండి నడచిన సేనలు 30 మైళ్ల ప్రాంతం ఆక్రమించుకున్నాయి. దారిలోఉన్న అటంకాలను ఈ సేనలు తొలగించుకుంటున్నాయి. కొన్ని చోట్ల పోర్చుగీసు సేనలు పారిపోయిన మందు పాతర్లు కూడా తొలగింపబడుతున్నాయి. కొన్ని వంతెనలు ధ్వంసమైఉన్నట్లు కూడా మనసేనలు కనుగొన్నాయి.

డయ్యూ, డామన్ ఆక్రమణ

డయ్యూ, డామన్ విమానాశ్రయాల్ని మన సేనలు ఆక్రమించుకున్నట్లు తెలిసింది.

సావంత్‌వాడి వైపునుండి వెళ్ళిన సేనలు కూడా ముందుకు చొచ్చుకుపోతూ అడ్డమైన పోర్చుగీసు దళాల్ని వెనుకకు నెట్టుతున్నాయనీ వలువురు శత్రుసైనికులు మరణించారనీ ఢిల్లీకి తెలుపబడింది.

గోవాహార్బరు వైపు భారత నౌకాదళం ప్రవేశిస్తున్నది. బాంబులు హార్బరు మీద వేయబడలేదు. కాని అక్కడఉన్న 2 పోర్చుగీసు నౌకలు ముంచబడినాయి. హార్బరులోనేపోర్చుగీసు యుద్ధనౌకలు దాగి ఉన్నాయనీ అవి బయటకు రావడంలేదనీ బొంబాయికి వర్తమానం అందింది.

గోవాలో నగరాలు వశం

గోవాలో ముందుకు పోతున్న పదాతిసేనలు కాంక్వేలిం అను పట్టణాన్ని వశపరచుకున్నట్లు ఆలిండియా రేడియో నేటి మధ్యాహ్నం ప్రసారం చేసింది. ఈ సేనలు దానికి తూర్పున ఉన్న మోన్‌లింను పట్నాన్నికూడా స్వాధీనపరుచుకున్నాయి.

శ్రీ జీవరాజ్ మెహతా ప్రకటన

డయ్యూ, డామన్‌లు మన వశమైనట్లు గుజరాత్ ముఖ్యమంత్రి డాక్టర్ జీవరాజ్ మెహతా నేటిమధ్యాహ్నం బరోడాలో చిన్న మొతాల పొదుపు ఉద్యమశిబిరాన్ని ప్రారంభిస్తున్న సందర్భముగా ప్రకటించారు' త్వరలోనే గోవా ఆక్రమణ కూడా పూర్తికాగలదని ఆయన ఆశించారు. ఉత్తర సరిహద్దులలో వైనా, వాయవ్యంగా పాకిస్థాన్ మనల్ని బెదిరిస్తుంటే రొమ్ముల కుంపటిగా ఈ గోవా సమస్యను ఎన్నివాళ్ళు ఉపేక్షించగలరో అని డాక్టర్ మెహతా ప్రశ్నించారు. ఈ విదేశీ బెదిరింపులను తట్టుకోడానికి గోవా విముక్తి మనకు తోడ్పడ గలదని ఆయన అన్నారు.

నిర్మల్ సమితిచేసిన కృషి

జిల్లాకలెక్టర్ వివరణ

ఆదిలాబాదు, డిసెంబర్ 18

ఆదిలాబాదు జిల్లా కలెక్టరు శ్రీ కె. వి. ఎస్. సూర్యనారాయణ ఈనెల 12 న నిర్మల్ సమితి కార్యాలయాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న కృషిని పరిశీలించారు. నిర్మల్ పంచాయతీ సమితిచేసిన కృషిని సమీక్షిస్తూ సమితి ప్రాంతంలో 1961-62 సంవత్సరంలో 1648.69 మణుగుల ఎరువులు పంపిణీచేయబడ్డాయన్నారాయన. గత సెప్టెంబరు అఖరునాటికి 297 మణుగుల మేలురకపు విత్తనాలు, 19మణుగుల పచ్చి యెరువు, 5 మంచి జాతికి చెందిన యెడ్లు జిల్లాకు ప్రాంతంలో సరఫరా చేయబడ్డాయని కలెక్టరుపేర్కొన్నారు. ఇదేసమయంలో 12.2 వ్యవసాయ పద్ధతుల ప్రయోగాలు జరుపబడ్డాయని 488 యకరాల భూమిలో జపాన్ సాగుపద్ధతి ప్రకారం పరిపంట వేయబడిందని, 153 యకరాలభూమి కొత్తగా సేద్యయోగ్యం చేయబడిందని 10 మంచినీటి నూతులు త్రవ్వటమే కాక ఉన్న బావులకు మరమ్మతులు చేయటం జరిగిందని, ఆయనచెప్పారు.

60 ప్రాథమిక విద్యాకేంద్రాలు, 6 యూత్‌క్లబ్బులు, 10 మహిళా సంఘాలు సమితి ప్రాంతములో నిర్వహించబడుచున్నవి లక్ష్మణ్ చాందాలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నిర్మించుటకయి రు. 10 వేలు ప్రజల నుంచి విరాళము సేకరించబడినదని బ్లాక్ ప్రాంతములో వివిధ అభివృద్ధి పనులు అమలుజరుపుటకయి గ్రామస్థులనుంచి రు. 8293 లు విరాళముగా వసూలు చేయబడ్డాయని కలెక్టరు శ్రీ సూర్యనారాయణ తెలియచేశారు. పంచాయతీరాజ్ వార్షికోత్సవ సందర్భంలో 5 పాఠశాల భవనాలు, 6 పంచాయతీ భవనాలు, 2 కొత్తనూతులు ఒకరోడ్డు చిన్నవంతెన నిర్మించుటకయి సమితి పూనుకొన్నదని ఆయన వివరించారు.

...—

ఆలేరులో భాగవత సప్తాహం

ఆలేరు, డిసెం 18

అష్టగ్రహకూట అరిష్ట నివారణార్థము యీనెల 17 నుంచి యిక్కడ శ్రీ సీతారామ కల్యాణ భాగవత సప్తాహము జరుగుచున్నది. ఈ కార్యక్రమాలు యీ నెల 24 వరకు నిర్వహించబడతాయి. ఈ సందర్భములో పురాణశ్రవణము, అర్చనలు, జపాలు, ఉపనిషత్ పారాయణ, హరికథా కాలక్షేపాదులు రోజూ యేర్పాటు చేయబడ్డాయి.

భారతసేన విజయం పొందాలి

ఆఫ్రేషియా రాయబారవర్గాల ప్రార్థన

న్యూయార్కు, డిసెంబర్ 18

భారత సేనలు పోర్చుగీసు వలసలపైకి నడిచినాయని వార్తను రేడియో ద్వారావిని ఇచటి ఆఫ్రేషియా దౌత్య వర్గాలవారు భారత సేనలు శీఘ్రంగా విజయం పొందాలని ప్రార్థించారు.

వలసతత్వాలకు వ్యతిరేకంగాసమితి చేసిన తీర్మానాలను అంగోలా, మోజంబిక్‌లగో అమలు పరచకున్న, శాంతి శక్తి సంపన్నులై భారతదేశమువలెనే చర్యతీసుకోవాల్సి వస్తుందని ఆఫ్రికా దౌత్యవర్గాలవారన్నారు.

ప్రపంచమంతటా సైనికకూటములు గల అమెరికావంటి దేశాలకు భారతదేశంసైనికచర్యతీసుకోవలసి వచ్చుట ఒక సమస్య అయిందని ఆఫ్రేషియా ప్రతినిధులు అన్నారు. స్పెయిన్‌లో అమెరికా స్థావరాలకొన సాగించుటకు అమెరికా విదేశీయాంగ కార్యదర్శి డీన్‌రస్క్ జనరల్ ఫ్రాంకో (స్పెయిన్)తో నిన్నమాట్లాడినపుడు రస్క్‌సాలాజార్‌ను బలపరస్తూ మాట్లాడారని, అందువల్లే అమెరికా విదేశీయాంగ శాఖ అధికారులు భారతీయ చర్యను విమర్శించారని వారు అన్నారు.

ఇండోనేషియా మద్దతు

భారత చర్యపట్ల ఇండోనేషియా తమ మద్దతును ప్రకటించింది. భారత దేశము శాంతిని కాంక్షించునట్టిది. అయినా అది సైనికచర్యకుదిగాల్సిన పరిస్థితి యేర్పడిందని విదేశీయాంగ మంత్రిత్వ ప్రతినిధి అన్నారు. వలస రాజ్యాల విషయమై రాజీబేరాలకు తావేలేదు. వలసలున్నచోట ఒకొక్క అప్పుడు ప్రజలు కొన్నిత్యాగాలను కొంతవరకు చేస్తారు. అట్టి త్యాగాలకు హద్దువుంది. కాని వలసరాజ్యాలదురాగతాలు అధికమైనపుడు విమోచనానికి అన్నీ విధాలయత్నించాల్సియే వస్తుందని ఆయనఅన్నారు.

సమీకృతపాల పథకం

సమీకృత పాలపథకం అమలువిషయంలో ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నదని ప్రజలకు తెలుసు. న్యూఢిల్లీలోని యునెస్కో ముఖ్యాధికారి శ్రీ ఎ. ఇగ్గర్ ఆంధ్రప్రదేశ్ పాల కమిషనరు శ్రీ వి. ప్రభాకరరావు ఐ.ఎ.ఎస్.తో యీ పథకం అమలును గురించి వివిధ విషయాలపై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా హైదరాబాదు, విజయవాడలలో వెలకొల్పబడే కేంద్రాలకు అవసరమైన పరికరాల కొనుగోలుకై న్యూఢిల్లీలోని యునిసెఫ్, యూరపులోని కొన్ని సంస్థలకు కొనగోలు ఆర్డరులు యిచ్చారనీ, రాష్ట్ర ప్రభుత్వం పాలకేంద్రాల భవన నిర్మాణాలు శీతల కేంద్రాల నిర్మాణపు పనులను సాధ్యమైనంత త్వరలో పూర్తిచేయాలని ఆయన సూచించారు.

శాసనమండలి ఓటర్ల జాబితాలు

ఓటర్లు తెలపవలసిన వివరాలు

పట్టభద్రులు, ఉపాధ్యాయుల నియోజక వర్గాలకు సంబంధించిన ఓటర్ల ప్రారంభజాబితాలను 1961 డిసెంబరు 8వ తేదిన ప్రకటించటము జరిగిందని యీ నియోజక వర్గాల ఓటర్లకు తెలియజేయడమవుతున్నది. ఈ జాబితాలలో కొందరు ఓటర్ల విషయంలో వృత్తి, వయస్సు మొదలయిన అంశాలకు సంబంధించిన సమాచారము ఇవ్వబడనట్టు కనుగొనబడినది. జాబితాలలోని ఈ భాగాలు కలెక్టర్లు, తహశీల్దార్లు మొదలయిన వారి కార్యాలయాలలో లభిస్తాయి. ఓటర్ల తుది జాబితాలు 1962 జనవరి 10 వ తేదీన ప్రకటించబడవలసి వుంది కాబట్టి మున్ముందు ఎటువంటి ఇబ్బంది జరుగకుండా వుండేందుకయి పై సమాచారాన్ని ఆయా ఓటర్లనమోదు అధికారులకు తక్షణమే లభింపజేయవలసిందిగా ఓటర్లకు విజ్ఞప్తి చేయడమవుతున్నది.

ఈసమాచారము తెలపటానికి నిర్ణీత ఫారమేమీలేదు. ఓటర్లు యీ సమాచారాన్ని జాబుద్వారా తెలిపితేచాలు.

గత శుక్రవారం నాడు గోషామహల్ స్టేడియంలో జెమిని సర్కస్ ప్రారంభ ప్రదర్శనకు ఆంధ్రప్రదేశ్ ఐ.జి.పి. ఎ.కె.కె. నటియార్ ప్రారంభోత్సవం చేశారు. శ్రీ నంబియార్ ఫ్లయింగ్ ట్రాపెజ్ అను ఆకర్షకమైన ఐటమ్ చూస్తున్న దృశ్యమిది.

రాష్ట్ర శిశు సంక్షేమశాఖ సభ్యుల సమావేశం

హైద్రాబాదు, డిసెం 18

రాష్ట్ర శిశు సంక్షేమసంస్థ సభ్యుల సమావేశం ఈ నెల 28వ తేదీ మధ్యాహ్నము రెడ్‌హిల్స్‌లోని ఐ.సి.ఎస్. డబ్ల్యు. సంస్థ కార్యాలయంలో శిశు సంక్షేమ సంఘ అధ్యక్షులు రాష్ట్ర ఆరోగ్యశాఖా మంత్రి శ్రీ పి. వి. జి. రాజు అధ్యక్షతన జరుగుతుంది. కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ అధ్యక్షులు, భారత శిశు సంక్షేమ సంస్థ ఉపాధ్యక్షులు, శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ సమావేశంలో ప్రసంగిస్తారు.

పాక్ పోలీసులచే ఒక భారతీయుని హత్య

అమృతసర్, డిసెం 18

పాకిస్థాన్ సరిహద్దు పోలీసు గత సాయంత్రం ఒక భారతీయ పశువుల కాపరిని భారత సరిహద్దు గ్రామం శాహ్లీవాలావద్ద కాల్చివేసారు. ఈ పశువుల కాపరిని బలవంతముగా తమ భూభాగంలోనికి లాగుకోవెళ్ళి పాకిస్థాన్ పోలీసులు ఈతనినుండి కొంత సమాచారాన్ని రాబట్ట ప్రయత్నించారని తరువాత చంపివేశారని తెలుస్తున్నది

In the matter of the Companies Act 1956 and in the matter of The Hyderabad and Secunderabad Timber Merchants' Association No. 17, New Bhoiguda, Secunderabad.

(PURSUANT TO SECTION 485 OF THE COMPANIES ACT 1956)

At a general meeting of the Company duly convened and held at Goshamahal, Hyderabad on the fifteenth day of December 1961 the following special resolution was unanimously passed:-

"THAT the above Company be wound up forthwith and that Sri V. Jagadiswar Rao, S/o Sri V. Baliah be appointed to act as "LIQUIDATOR" in the members Voluntary Liquidation proceedings honourarily".

Hyderabad. Dated. 18-12-1961.

N. Lakshminarayana Director.

NOTICE OF APPOINTMENT OF LIQUIDATOR PURSUANT TO SECTION 516 OF THE COMPANIES ACT 1956

I, V. Jagadiswar Rao S/o V. Baliah R/o Goshamahal, Hyderabad hereby give notice that I have been appointed liquidator of The Hyderabad and Secunderabad Timber Merchants' Association, 17 New Bhoiguda, Secunderabad, by a special resolution of the Company dated 15-12-1961.

Dated at Hyderabad the 18 th December 1961.

V. Jagadiswar Rao.

రైల్వేలచే చేరవేయబడు సామగ్రికి బాధ్యత వహించుట

1932 జనవరి మొదటి తేదీనుండి రైల్వేలలో పంపబడు సామాను, జంతువులు మున్నగువాని నష్టము ధ్వంసము చెడిపోవుటకు రైల్వే వారి బాధ్యతల హెచ్చించే 1961 భారత రైల్వేల చట్టము అమలులోనికి వస్తుంది. రైల్వేలలో పంపుటకై ఇట్టి వివిధ సామగ్రిని ఏయే విధముగా ప్యాక్ చేయాలో తెలుపు నిబంధనలుగూడా ఈ తేదీనుండి సవరించబడి అమలులోకి తేబడుచున్నవి.

ప్రతి సరుకుకై బంగీచేయు కొత్త నిబంధనల వివరములు ఐ. ఆర్. సి. ఎ. గూడ్స్ టారిఫ్ పార్ట్ 1 నెం. 31 సవరింపబడిన ప్రచురణలో ఇవ్వబడినవి. ఇప్పుడు ఈ టారిఫ్ కాపీలు అమ్మకమునకు ప్రధాన కార్యదర్శి ఇండియన్ రైల్వే కాన్ఫరెన్స్ అసోసియేషన్ చమ్స్‌ఫర్డ్‌రోడ్ న్యూఢిల్లీ, చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్ వెస్టర్న్ రైల్వే చర్చిగేట్ బొంబాయి 1. చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్ సెంట్రల్ రైల్వే బొంబాయి వి. టి. వద్ద లభించగలవు. ప్రతి స్టేషన్ యొక్క గూడ్స్ షెడ్‌లోగూడా రిఫరెన్స్ కొరకు ఈ టారిఫ్ ప్రతి లభించగలదు. సామానులు రైల్వేలలో పంపువారు ఈ క్రొత్త ప్యాకింగ్ షరతులను మరియు క్రొత్త టారిఫ్‌లోని నాల్గవ షేడ్యూల్‌గల 120 రూల్‌ను పరిశీలింప గోరుచున్నారు.

సెంట్రల్ అండ్ వెస్టర్న్ రైల్వే

22-12-61 శుక్రవారము మధ్యాహ్నం 12-15 నుండి ప్రారంభం

మహత్తర సన్నివేశములతో ఉత్తమ వినోద మునిచ్చు చిత్రం.

"ముసింజ" పెయింగ్ గెస్టు, లా మ్యారేజ్ చిత్రముల నిర్మాత సుబోధ్ ముఖర్జీ సమర్పించుచున్న శాస్త్రీయమైన సంగీతం.

అందాల రాణి:- సైరా బాను. & సుబోధ్ ముఖర్జీస్ పాటిలేని మేటి నటుడు:- సమ్మీకపూర్.

జంగ్లీ

(ఈస్ట్‌మ్యాన్ కలర్)

తా॥ సైరాబాను, సమ్మీకపూర్, శశికళ, అనూప్‌కుమార్, అజాత్, లలితాపవార్, హెలెన్.

నిర్మాత, దర్శకుడు: సుబోధ్ ముఖర్జీ సంగీతం: శంకర్ జైకిషన్.

దిల్‌షాద్- హైద్రాబాద్.

శుక్ర, శని, ఆది, సోమ 4 ఆటలు: 12-15, 3-15, 6-30, 9-30.

హెచ్చుతరగతులకు ఉ॥ 11-00 నుండి 1-00 గం. మధ్యన అడ్వాన్సు బుకింగ్.

కమల్- హైద్రాబాద్.

శుక్ర, శని, ఆది, సోమ 3 ఆటలు: 3-15, 6-30 మరియు 9-30.

హెచ్చు తరగతులకు ఉ॥ 10-00 నుండి 1-00 గం. & ఆటల సమయములో అడ్వాన్సు బుకింగ్.

అజంతా- నిజాంద్రాబాద్.

శుక్ర, శని, ఆది, సోమ 4 ఆటలు: 12-15, 3-15, 6-30, 9-30.

హెచ్చు తరగతులకు ఆటల సమయములో అడ్వాన్స్ బుకింగ్.

—:ప్రకాశ్ పిక్చర్స్ విడుదల:

22-12-61 శుక్రవారం నుండి విడుదల

ఆకర్షణీయమైన దృశ్యములతో వినోదమునిచ్చు చిత్రం.

లక్షల వ్యయంతో తయారుచేసిన శ్రావ్యమైన సంగీతమయ చిత్రం.

చిత్రకళా సమర్పించు చిత్రాలయా వారి

విరిసిన వెన్నెల

తా: వైజయంతిమాల, జెమినీగణేశన్, తంగవేలు, లలిత, రాజు, శాంతి నూతన తార.

దర్శకత్వం: శ్రీధర్. సంగీతం: ఎ. రామ్. రాజ.

ప్రభాత్ హైద్రాబాద్. రామా వరంగల్.

—:తదుపరి మార్పు:—

అలంకార్- నిజాంద్రాబాద్.

—విజయ విడుదల.

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publication Ltd, Golkonda Printing Press Hyderabad A. P.